

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 28 మార్చి 2023



దేశంలో పెట్రేగుతున్న దౌర్జన్యం



• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- నల్గొండ

ప్రధాని మోడీ హయాంలో మతోన్మాద రాజకీయం, కార్పొరేట్ దోపిడీ కవల పిల్లల్లా అవతరించాయని, దీనివల్ల దేశంలో దౌర్జన్యం పెచ్చురిల్లుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి దుయ్యబట్టారు . కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 17న వరంగల్లులో ప్రారంభమైన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. సందర్భంగా పట్టణంలోని భాస్కర్ టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ బీజేపీ దుర్మార్గమైన విధానాలతో లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమాఖ్య స్ఫూర్తిపై దాడులు పెరిగాయని తెలిపారు. మోడీని గద్దె దించితేనే రాజ్యాంగం, ప్రజాస్వామ్య హక్కులు కాపాడబడతాయని, దేశంలో ప్రజా ఉద్యమాలు బలపడతాయని అన్నారు. 'రాజ్యాంగాన్ని రక్షిద్దాం... ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం' అనే నినాదంతో సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన జన చైతన్య మోడీ విధానాలను వ్యతిరేకించిన వారిపై దేశ ద్రోహులనే ముద్ర వేస్తున్నారని అన్నారు. దేశంలో 140 కోట్ల ప్రజలు తన వెనకే ఉన్నారనే భ్రమలో మోడీ ఉన్నారని, బిజెపికి దేశంలో కేవలం 37 శాతం మంది మాత్రమే ఓటు వేశారని, 63 శాతం వ్యతిరేకించారని గుర్తు చేశారు. బీజేపీ * యేతర ప్రభుత్వాలను గవర్నర్లతో అస్థిరపర్చడం, ప్రతిపక్ష నాయకులను సీబీఐ, ఈడీలతో హింసించడం బీజేపీ విధానంగా మారిందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 5,500 మంది విపక్ష నేతలపై ఇడి కేసులు నమోదు చేస్తే వాటిలో కేవలం 0.5 శాతం కూడా రుజువు కాలేదన్నారు. ప్రతిపక్ష నాయకులను లొంగ దీసుకునేందుకు ఈడీ, సీబీఐలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. మోడీని ఓడించేవారే లేరనేది బోగస్ ప్రచారమే అని చెప్పడానికి ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీ అధికారం కోల్పోయిందని, త్రిపురలో 14 మంది బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోయారని, ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో పరాభవం చవిచూసిందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను, ప్రజలను దోచుకుంటోందని, కొత్త ఉద్యోగాలివ్వకుండా ఉన్న ఉద్యోగాలను రద్దు చేస్తోందని విమర్శించారు. ఉచితంగా రేషన్ ఇవ్వకపోతే 80 కోట్ల మంది నిరుపేదలు బతకలేని పరిస్థితి దాపురించిందంటే దేశ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రత్యామ్నాయ విధానాలతోనే దేశానికి మేలు జరుగుతుందని, అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదానీ ఆర్థిక కుంభకోణంలో ఆయన తప్పు లేకుంటే జెపిసి ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. కార్పొరేట్లకు పన్ను మినహాయింపు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి బడా వ్యాపారులు తీసుకున్న రూ.11 లక్షల కోట్లు వసూలుకు ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేస్తేనే దేశానికి మేలు జరుగుతుందని తెలిపారు. మోడీని గద్దె దించితేనే ఇది సాధ్యమవుతుందన్నారు.





మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలపై రాజీలేని పోరాటాలు...

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలపై రాజీలేని పోరాటాలుపోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ పేద,మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని విమర్శించారు.దేశంలో పెట్టుబడిదారులకు పన్నుల రేట్లలో ప్రభుత్వ రాయితీలు కల్పిస్తూ,పేద, మధ్యతరగతి వర్గాలపై భారాలు మోపడం దుర్మార్గమన్నారు.బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.ప్రధాని మోడీ తన అనుచరులైన అదాని సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించే శక్తులు మీద దాడులు చేయడమే నిదర్శనమన్నారు.







అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

ఆధాని కుంభ కోణం పై సమగ్ర విచారణ జరిపి బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి కట్టించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు దాసోహమై దేశ సంపదను దోచి పెడుతున్నారని అన్నారు. అదే కోవకు చెందిన ఆదాని భారతదేశంలోని అత్యంత సంపన్నుడిగా ఎదిగిన వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2002 రెండులో మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పుడు ఆదానీ మోడీ మధ్య సంబంధాలు మొదలయ్యాయని ఆ సంబంధాలతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను దాసోహం చేస్తూ కోట్ల సంపదను నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ఆదానికి దోసి పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే ఆదాని గుప్పెట్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, బ్యాంకుల నుంచి తీసుకున్న వేలకోట్ల రుణాలను తిరిగి కట్టించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం దేశభక్తితో మాట్లాడుతున్న మోదీశా ఈ దేశ ప్రజలపై పెనుబారాలు మోపుతూ దేశ సంపదను కొంతమందికి దోచిపెట్టడం, దేశభక్తా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి రైతు రంగానికి పోలవరం ప్రాజెక్టుకు నిధుల ఊసే లేదన్నారు. కానీ పెట్టుబడిదారీ కార్పొరేటర్లకు లక్షల కోట్లు కేటాయించడం దుర్మార్గమని దుయ్యబట్టారు.



వామపక్షాలతో పోరాటాలు నిర్వహిస్తాం- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

కేంద్ర ప్రభుత్వం తక్షణమే అదానిపై సమగ్ర దర్యాప్తు జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వామపక్షాలందరినీ ఐక్యం చేసి ఆదానిపై చర్యలు తీసుకునే వరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడమే వామపక్షాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య యాత్ర రథసారథి పోతినేని సుదర్శన్, యాత్ర నాయకులు కోట రమేష్, పిట్టల రవి, , జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, మహమ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, గంజి మురళీధర్, నన్నూరి వెంకటరమణారెడ్డి, దండం పల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, వి. వెంకటేశ్వర్లు, రవి నాయక్, ఆనంద్, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, మంగారెడ్డి, గౌతమ్ రెడ్డి, కొండ వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, గుండాల నగేశ్, భూతం అరుణకుమారి పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -చిట్యాల టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోన్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర సోమవారం రాత్రి చిట్యాల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన చెరుపల్లి సీతారాములతో కలిసి మాట్లాడుతూ.. దేశంలో అత్యధికంగా ఉన్న హిందువులను మోసగిస్తూ... వారిని ఇతర మతాల మధ్య విభేదాలు సృష్టించేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఎవరు వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కక్షగడుతుందని ఆరోపించారు. 8రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టిన పాపపు చరిత్ర బీజేపీది అన్నారు. ప్రభుత్వ ఆస్తుల నన్నింటిని కారు చవుకగా కార్పొరేటు శక్తులకు అప్పగిస్తుందని విమర్శించారు. బీసీ జనగణన చేయాలని కేంద్రంలోని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఉన్న అధికారాలను బీజేపీ ప్రభుత్వం హరిస్తుందన్నారు. విద్యుత్తు రంగంపై రాష్ట్రాలకు అధికారం లేకుండా చేస్తున్నారన్నారు. కులాలు, మతాల ప్రస్తావన లేకుండా ఒకే కులం అని చెప్పే దమ్ము కమ్యూనిస్టులకే ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నందునే తాము మద్దతునిస్తున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో కూడా బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. రాజకీయంగా టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేసినా పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ, కేసిఆర్ ప్రభుత్వం పై పోరు కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. జన చైతన్య యాత్ర బహిరంగ సభలో ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, మేక అశోక్ రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్‌ఆ పార్టీ నాయకులు జిట్ట నగేష్, మల్లం మహేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, నారబోయిన శ్రీనివాసులు, శీల రాజయ్య, అర్రూరి శ్రీనివాసులు, రుద్రారం పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.







29న జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలి : పోతినేని

చిట్యాల : ఈ నెల 29న ఇందిరాపార్కులో జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. పట్టణకేంద్రంలో జనచైతన్యయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ ఈ నెల 17న హన్మకొండలో ప్రారంభమైన జన చైతన్య యాత్ర 29కి హైదరాబాద్ చేరుకుంటుందని యాత్ర ముగింపు సందర్భంగా ఇందిరాపార్క్ లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభలో సీపీఐ(ఎం) పోలీట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ హాజరుకానున్నట్టు చెప్పారు. దేశంలో బీజేపీ మతోన్మాద విధానాలతో పాటుగా అప్రజాస్వామిక చర్యలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. ప్రశ్నించే వారిపై నిర్బంధాలు పెంచి తమ ప్రభుత్వ లోపాలను కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీ పార్లమెంట్ లో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఆయన పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయడం, దీనికి నిరసనగా వామపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్న క్రమంలో వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. యాత్రకు మంచి స్పందన రావడంతో పాటు ప్రజలు పెద్దఎత్తున కదిలారని యాత్ర విజయవంతానికి సహకరించిన ప్రజలు మేధావులు, మీడియా వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మహిళ 33 శాతం రిజర్వేషన్ ఎక్కడ?:

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఎక్కడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్, నిత్యావసరాల ధరలను పెంచి మహిళలను ఇబ్బంది పెడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు.మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. వారికి చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును తొక్కి పెడుతున్నారని. విమర్శించారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులో లోడంగి శ్రవణ్ కుమార్

దేశ ఆస్తులను అప్పనంగా అంబానీ, ఆదానీలకు తెగనమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లోడంగి శ్రవణ్‌కుమార్ అన్నారు. చేశారు. దేశ ప్రజల మీద అనేక రకాల పన్నులు విధిస్తూ నిత్యావసర ధరలను విపరీతంగా పెంచుతున్నారని బీజేపీని గద్దెనింపాలని కోరారు.

ప్రశ్నించే వారిని జైలు పాలు చేస్తున్నారు: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవాదాను

ప్రశ్నించే వారిపై నిర్బంధాలు పెంచి తమ ప్రభుత్వ లోపాలను కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహూల్ గాంధీ పార్లమెంట్ లో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఆయన పార్లమెంటరీ రద్దు చేయడం , ఎక్కడో చిన్న వాక్య పలికినందుకు జైలు పాలు చేయడం విడ్డురంగా ఉందని పేర్కొన్నారు. తక్షణమే బిజెపిని చిత్తుగా ఓడించాలని కోరారు.

ఎరుపెక్కిన నకిరేకల్



- జన చైతన్య యాత్రకు అపూర్వ స్పందన
- ప్రధాన రహదారిపై మోటార్ సైకిల్ ర్యాలీ
- బీజేపీ విధానాలను ఎండగట్టిన నాయకులు
- బీజేపీ పాలనలో కానరాని ప్రజాస్వామ్యం
- సీపీఐ(ఎం(కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి



నవతెలంగాణ -నకిరేకల్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేసి చైతన్య పరిచాందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర సోమవారం 11వ రోజు నకిరేకల్ పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ఊహించని రీతిలో ప్రజలు జన చైతన్య యాత్రలో పాల్గొని నాయకులకు స్వాగతం పలికారు. పట్టణంలోని తాటికల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి శివారు నుండి యాత్ర బృందం నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు లక్ష్మి, కందాల ప్రమీల, బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేసుకుంటూ మోటార్ సైకిల్ ర్యాలీ మధ్యన ప్రదర్శన సాగింది. తాటికల్ రోడ్డు నుండి హై స్కూల్ మీదుగా పట్టణ మెయిన్ సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం నాయకులు బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రజలకు వివరించారు. నకిరేకల్ లో జరిగిన జనచైతన్య యాత్రకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, మల్లు లక్ష్మి మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మారయ్య, చిన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో కానరాని ప్రజాస్వామ్యం

• సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

దేశంలో బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం కానరావడం లేదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర సోమవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ కు చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని, ఉచిత విద్యుత్ తొలగించాలని, సంక్షేమ పథకాలు తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. నిత్యవసరాలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శతకోటీశ్వరులను తయారు చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని దుయ్యబట్టారు. మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోతుందని హక్కులు నిర్వీర్యం చేయబడుతున్నాయన్నారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం లాక్కుంటుందని, వాస్తవాలను అర్థం చేసుకొని ప్రజలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో ఓ సందర్భంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యకు కోర్టు శిక్ష వేస్తూ తీర్పు చెబితే వెంటనే పార్లమెంటులో అతనిపై అనర్హత వేటువేయడం ఏమిటని ప్రశ్నించారు. అదాని అక్రమాలపై విచారణ జరపాలని 50 మంది విపక్ష ఎంపీలు ఆందోళన చేసే వారిని అరెస్టు చేయడం, లిక్కర్ పేరిట సిసోడియా, కవితపై కేసులు పెట్టి వేధించడం నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. బిజెపి మళ్లీ గెలిస్తే అదాని, అంబానీ, కార్పొరేట్ శక్తులు తప్ప ప్రభుత్వం రంగ సంస్థలు ఉండవన్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారనీ వివరించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేసి కార్మికులను వీధున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాడి జైలుకెళ్ళిన చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. లౌకిక విధానం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐఎం దేశవ్యాప్తంగా పోరాడుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో వామపక్ష భావాలు ఉన్నాయని తెలిపారు. సిపిఐ ఎం, వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి బిజెపి యత్నాలను తిప్పి కొడతామన్నారు దేశంలో ఒకే టాక్స్, ఒకే యాక్ట్ ఉండాలంటున్న కేంద్రం మరి ఒకే కులం ఉండాలని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు.

పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు సోమవారం నకిరేకల్ కు చేరుకున్న జన చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు పేద ప్రజల పక్షపాతిగా కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు ఏనాడు అధికారం కావాలని కోరుకోని పార్టీ కమ్యూనిస్టులేనన్నారు బిజెపి పెత్తందారుల కొమ్ముకాస్తూ ప్రజా సమస్యలను ప్రస్తావించే ప్రతిపక్ష పార్టీలపై కక్షగట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు చేసి కార్పొరేటర్లకు ధారా దత్తం చేస్తుందన్నారు. దేశ సంపదను అంబానీ, ఆధానీలకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి పై సమిష్టిగా పోరాడేందుకు ప్రజలు కలిసి రావాలన్నారు. కమ్యూనిస్టుల ఆలోచన విధానాలు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు సంక్షేమం వైపే ఉంటాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిలబడి పోరాడే పార్టీలకు అండగా ఉండి వారి పోరాటాలలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య,, మల్లు లక్ష్మి ,మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మారయ్య చిన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి మహిళల పట్ల చిన్నచూపు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మహిళల పట్ల చిన్నచూపు ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ కు చేరిన జనచైతన్య యాత్ర బహిరంగ సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. బీజేపీ పాలనలో మహిళల హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంలో విఫలమయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తే వారిపై భిన్నభిప్రాయాలు చెప్పే వారిపై దాడులు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు బీజేపీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎదురించేందుకు కలిసి రావాలన్నారు.



నల్లగొండ



నకిరేకల్‌లో



నల్లగొండ



చిట్యాల

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం 28 మార్చి 2023



రక్తహీనతపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గర్భిణీలు, బాలింతలు రక్తహీనతపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి కోరారు. పట్టణంలోని ఈదులగూడెం అంగన్‌వాడీ రెండవ సెంటర్ పరిధిలో కిశోర బాలికల రక్తహీనత గురించి సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలన్నారు. కిశోర బాలికలకు ఐరన్ టాబ్లెట్స్, గర్భిణీ, బాలింతలకు ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ టీచర్ బొందు పార్వతి, ఆశా వర్కర్లు నవ్య, స్రవంతి, ఆయమ్మ జీ.లక్ష్మి, గర్భిణీలు బసవ దేవి, నాగశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-కేతపల్లి



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన కేతపల్లి మండల కేంద్రంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతపల్లి మండల కేంద్రానికి చెందిన ఇండేన్ గ్యాస్ డీలర్ పిల్లలమర్రి జ్యోతి (43) తన స్కూటీ పై ఇంటి నుండి ఇండియన్ గ్యాస్ ఆఫీసుకి వెళుతుండగా డీపాల్ స్కూల్ జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకుని రహదారిని దాటుతున్న క్రమంలో హైదరాబాదు నుండి సూర్యాపేట వైపు వెళుతున్న ఆటో అతివేగంగా జ్యోతి స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జ్యోతి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, జ్యోతి భర్త రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై ఎం.అనిల్ రెడ్డి తెలిపారు.

కదిలిన ఎర్రదండు

- వేలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ
- ఎరుపెక్కిన నీలగిరి
- సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్, సీపీఐ



నవతెలంగాణ-నల్లగొండ

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం కేంద్ర ప్రభుత్వం మతోన్మాదం కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈనెల 17న వరంగల్లో ప్రారంభమైన జన చైతన్య యాత్ర సోమవారం జిల్లా కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా కమ్యూనిస్టు కార్యకర్తలు వేలాది వాహనాలతో కలెక్టర్ కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. భారీ ర్యాలీతో అక్కడినుండి బీటీఎస్ మీదుగా భాస్కర్ టాకీస్ వరకు కవాత్ నిర్వహించారు. సుమారు 5 కిలోమీటర్ల వరకు వేలాది బైక్లతో కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి ఎర్రజండాలతో ప్రదర్శన చేశారు. జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిలలో ఎర్రని తోరణాలు బ్యానర్లు ఫ్లెక్సీలతో పట్టణమంతా ఏర్పుమయమైంది.

ఆకట్టుకున్న కళా ప్రదర్శన

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు



వ్యతిరేకంగా బహిరంగ సభపై ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించిన ప్రదర్శన ప్రజలని ఆకట్టుకుంది. పాటల పాటలతో సభా వేదిక సప్పట్ల ధ్వనులతో దద్దరిల్లింది.

జన చైతన్య యాత్రపై పూలవర్షం

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచడం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన జన చైతన్య యాత్రకు నల్లగొండ ప్రజలు భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు కలెక్టర్ కార్యాలయం నుండి భాస్కర్ టాకీస్ వరకు యాత్రపై పూల వర్షాలు కురిపించారు.



సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్, సీపీఐ

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రకు జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాత్రకు సంఘీభావం తెలిపి సభలో ప్రసంగించారు.

జన చైతన్య యాత్రతో ఎరుపెక్కిన నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చేపట్టిన జనచైతన్య యాత్ర సోమవారం సాయంత్రం నార్కట్ పల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా జనచైతన్య యాత్రకి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సుదర్శన్, చెరుపల్లి సీతారాములు బృందానికి నార్కట్ పల్లిలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జన చైతన్య యాత్ర సందర్భంగా మండల పరిధిలోని ఏపీ లింగోటం శివారు నుంచి 500 ద్విచక్ర వాహనాలతో ఎర్రజండాలతో ఘనంగా స్వాగతం పలికారు. జన చైతన్య యాత్రతో రహదారి ఎరుపెక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోజి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పేద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరీ యాదగిరి, చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, అర్థం శ్రీను, ఐలయ్య, దండు రవి, శంకర్, బిక్షం, పులిపల్లి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం

నవతెలంగాణ-మాడుగులపల్లి



ఈనెల 17వ తేదీన మొదలైన జన చైతన్య యాత్ర వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లా మీదుగా మాడుగులపల్లి మండలానికి సోమవారం ఉదయం 8 గంటలకు చేరుకుంది. ఈ యాత్ర బృందానికి సారథ్యం వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలకు మాడుగులపల్లి సీపీఐ(ఎం) నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, మల్లారెడ్డి, చారి, ఎర్ర కన్నయ్య, మేడం రవి, నగిరే కృష్ణయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు రైస్ మిల్ హమాలీల ఘన స్వాగతం



మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర సోమవారం మిర్యాలగూడ నుండి వేములపల్లి, మాడుగులపల్లి, తిప్పర్తి మీదుగా నల్లగొండకు వెళ్ళింది. మిర్యాలగూడ నుండి వేములపల్లి వైపు వెళ్తున్న బృందానికి రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. బృందం నాయకులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బృందం సభ్యులు పోతినేని సుదర్శన్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలను పూలదండలతో సత్కరించారు. పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. జన చైతన్య యాత్రకు తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీపీఐ(ఎం)మండల కార్యదర్శి రవి నాయక్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, సీపీఎం జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు చౌగాని సీతారాములు, యేసు, తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు జనం జేజేలు



వేములపల్లి : బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన జన చైతన్య యాత్రకు జనం జేజేలు పలికారు. పూల జల్లులతో స్వాగతించారు. ఈ నెల 17న ప్రారంభమైన జన చైతన్య యాత్ర బైక్ ర్యాలీలతో సోమవారం ఉదయం మండలంలోకి ప్రవేశించింది. జన చైతన్య రథసారథులకు దారి పొడవున మిల్లుల వెంట కార్మికులు పూలజల్లు కురిపించి పూలమాలలు వేసి జేజేలు పలికారు. మండల కేంద్రానికి చేరుకున్న జనచైతన్య యాత్రకు మండలం ఘన స్వాగతం పలికింది. చైతన్య రథసారథులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, మల్లు లక్ష్మిలకు పూలమాలలు వేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, పునీత్ రెడ్డి, పాల్వాయి రామ్‌రెడ్డి, కోడిరెక్క వెంకన్న, బ్రహ్మచారి, పిట్టల సైదులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌తో రోగాల బారిన ప్రజలు

- ఈ విషయంపై సీఎంకు లేక రాస్తా
- డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి

తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ఉదయ సముద్రం పానగలు చెరువులో ముంపు గ్రామమైన చందనపల్లి సమీపంలో మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ ఉండడం వలన దోమలు, ఈగలు, పొగతో ప్రజలు రోగాల బారినపడుతున్నారని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం జనచైతన్య యాత్రలో భాగంగా డంపింగ్ యార్డును పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు వీరభద్రంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్త డంపింగ్ యార్డ్ మంచినీటి చెరువుకు ఫర్లాంగ్ దూరంలో ఉందని దీనివలన వ్యర్థపదార్థాలు, దుమ్ము, ధూళి కలుషితమై తాగే నీరు విషపు నీరుగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చెత్త డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా లేక రాసి వివరిస్తానని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల



సూరారం, రామారం, చందనపల్లి, శేషమ్మగూడెం, అల్లిగూడెం, పజ్జూరు, తదితర గ్రామాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, పోతినేని సుదర్శన్, చందనపల్లి గ్రామస్తులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభావతి, పాలడుగు నాగార్జున, గ్రామ సర్పంచ్ మనమ్మ, రమేష్, ఎంపీటీసీ పెద్ది ఇందిరమ్మ వెంకటయ్య, పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పోలే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దేశ పరిరక్షణ కోసమే జనచైతన్య యాత్ర

- చిట్యాల బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన నాయకులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

ఇటీవల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పోకడలు చూస్తుంటే నియంతృత్వ పాలనను తలపిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చిట్యాల మండలంలో జరిగే జనచైతన్య యాత్ర బహిరంగ సభకు మునుగోడు నియోజకవర్గం సీపీఐ(ఎం) నాయకులు భారీ బైక్ ర్యాలీలతో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేనట్లుగా ఉందని ఆరోపించారు. నేడు కోర్టులను, చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఉన్మాదపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దేశ సమైక్యత సమగ్రత లౌకిక తత్వాన్ని కాపాడాల్సిన కర్తవ్యం ప్రజల ముందు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, జిల్లా



కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి మల్లేశం, మండల కార్యదర్శి మిర్యాల భరత్, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఏర్పుల యాదయ్య, జెర్రిపోతుల ధనంజయ, సాగర్ల మల్లేష్, యసరాజు శీను, వరికుప్పుల ముత్యాలు, నారగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ప్రజా సమస్యలపై సాగిన చర్చ
- ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

మండల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. పలు శాఖల అధికారులను, ప్రజా ప్రతినిధులు వారి సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తగా వాటిని పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగు నీళ్ల, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. రైతుబీమా గత మూడు నెలల్లో ఆరుగురికి ఒక్కొరికి 5 లక్షలు వారి ఖాతాలో ప్రభుత్వం వేసిందన్నారు. 2022-23 సంవత్సరానికి 17,261 రైతులకు 22,40,9986 రూలు రైతు బంధు కింద ఖాతాలో జమ చేసిందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పోషన్ అభియాన్‌పై అవగాహన వేగవంతం చేశారన్నారు. మండలంలోని ఆరు వసతి గృహాల్లో 900 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. పశువులకు గలికుంటు వ్యాధినిరోధక టీకాలు వేసి పశువుల అభివృద్ధికి కృశి జరిగిందని చెప్పారు. వచ్చేనెల 03 వ తేదీనుంచి జరుగుతున్న పదవతరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు



జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం హాలియ మార్కెట్ చైర్మెన్ జువాజి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ విజయకుమారి, వైస్ ఎంపీపీ గోన వివేక్‌రావు, ఆర్‌డబ్ల్యుఏఈ దీక్షిత్, పశువైద్యాధికారి చంద్రబాబు, ఏఓ సందీప్‌రెడ్డి, ఏఈ దాసు, ఎంఈఓ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో వివిధ శాఖల అధికారులను సమావేశపరిచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై దరఖాస్తులు అదనపు కలెక్టర్‌కు అందజేశారు. దరఖాస్తులు స్వీకరించి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ, దరఖాస్తులను పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు అందజేశారు.

గ్యాస్ కొరత రాకుండా చూడాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

శ్రీరామనవమి, రంజాన్ పండుగల సందర్భంగా సిలిండర్ల కొరత రాకుండా కావలసిన స్టాక్‌ను తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు సూచించారు. సోమవారం గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లపై దాడి సరికాదు

- ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు

నవతెలంగాణ-నల్లగొండ



రోగులకు అత్యవసర సేవలందిస్తున్న డాక్టర్లపైన దాడులకు దిగడం సరైంది కాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్.పుల్లారావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజస్థాన్ ప్రభుత్వం రైట్ టూ హెల్త్ చట్టం వలన ఆస్పత్రుల్లో డాక్టర్లు సరైన సేవలు నిర్వహించలేరని పేర్కొన్నారు. డాక్టర్లపై దాడులకు నిరసనగా దేశవ్యాప్తంగా ఐఎంఏ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి నుండి గడియారం వరకు ఐఎంఏ నీలగిరి శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎంఏ నీలగిరి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌరీ శ్రీ, ఉపాధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, కోశాధికారి డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఈనెల 26న కాంగ్రెస్‌లో చేరిన సీపీఐ(ఎం) కార్యకర్త ఇందిరా, గ్రామ శాఖ అధ్యక్షులు రెమిడాల బిక్షం ఆధ్వర్యంలో సోమవారం తిరిగి మాతృ సంస్థ అయిన సీపీఐ(ఎం)లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుంటున్నారని, సీపీఐ(ఎం) నుండి పదిమంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారని పత్రికల్లో రావడం అవస్తావమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగాని లింగయ్య, మహిళా నాయకురాలు కొండేటి సుజాత, వడ్డగాని జానయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వడగండ్లతో... కడగండ్లు..

- ఈదురుగాలులతో రాళ్ల వర్షం
- 1,200 ఎకరాల్లో వరి పంట నేల మట్టం
- 430 ఎకరాల్లో తోటలు ధ్వంసం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అకాల వర్షం ఈదురుగాలులతో వడగండ్ల వాన రైతులకు కడగండ్లు మిగిల్చింది. మండల పరిధిలోని అమ్మనబోలు, అక్కనపల్లి, పల్లెపహాడ్, చిప్పలపల్లి, చిన్నతమ్ములగూడెం, భాజకుంటలో ఆదివారం సాయంత్రం, రాత్రి ఉరుములు మెరుపులతో భారీ ఈదురు గాలులతో వర్ష బీభత్సం సృష్టించింది.





ఆరు కాలం కష్టించి పండించిన పంట కోతలకు సిద్ధంగా ఉన్న సమయంలో వర్ష బీభత్సం రైతుల ఆశలపై నీళ్లు చల్లి కన్నీళ్లు మిగిల్చింది.

1,200 ఎకరాల్లో వరి పంట నేల మట్టం..

అమ్మనబోలు, అక్కనపల్లి, పల్లెపహాడ్, చిప్పలపల్లి, చిన్నతమ్ములగూడెం, భాజకుంటలో అనుకోకుండా కురిసిన వర్షంతో 1,200 ఎకరాల్లో ఇరవై శాతం వరి నేల మట్టం అయినట్టు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

అక్కనపల్లి గ్రామంలో ఎకరానికి 30 వేల రూపాయలు ఖర్చు చేసి పండించిన పంటను రేపో మాపో కోతలు కోసి మార్కెటుకు తరలించాల్సి ఉండగా అకాల వర్షం కడగలను మిగిల్చింది అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కనపల్లి గ్రామంలో కంబాలపల్లి సంపత్ 20 ఎకరాలు, గాయం నరేందర్‌రెడ్డి 12 ఎకరాలు, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి 12 ఎకరాలు, శ్రీనివాస్ 12 ఎకరాలు, ఎండీ. ఖలీల్ 8 ఎకరాలు, జక్కలి మల్లేష్ 5 ఎకరాలు, మిడిదొడ్డి శంకరయ్య 14 ఎకరాలు, అక్కంపల్లి నారాయణరెడ్డి రెండు ఎకరాలు, గాయం వెంకటరెడ్డి 9 ఎకరాలు, కంబాలపల్లి సంపత్ ఇరవై ఎకరాలు, తరాల వెంకన్న నాలుగు ఎకరాలు, గాయం సత్యంరెడ్డి 5 ఎకరాలు, చిగుర్ల రాములు తొమ్మిది ఎకరాలు, చీరల జయమ్మ రెండు ఎకరాలు, ఖమ్మం పాటి వెంకన్న నాలుగ ఎకరాలు, ఖమ్మంపాడు శంకర్ మూడు ఎకరాలు, జీడికల్లు మూడు ఎకరాలు, ఆదిరెడ్డి ఐదు ఎకరాలు, సల్ల యాదయ్య నాలుగకురాలు, నాగరాజు పది ఎకరాలు, నరసింహ 5 ఎకరాలు, తరాల లక్ష్మమ్మ మూడు ఎకరాలు, మల్లారెడ్డి 6 ఎకరాలు, ఖమ్మం మెట్టు శీను మూడు ఎకరాలు, రఘు మూడెకరాలు ధనమ్మ మూడు ఎకరాలు, కన్యమైన చంద్రయ్య ఆరు ఎకరాలు, అండాలు 2 ఎకరాలు, శ్రవణ్ కుమార్ ఏడు ఎకరాల్లో వరి పొలం 60 శాతంపైగా నేల మట్టమయింది. రైతులు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఆదుకోవాలి

కంబలపల్లి సంపత్ (రైతు అప్పనపల్లి)

మండల పరిధిలోని అక్కనపల్లి గ్రామంలో 20 ఎకరాలు నాలుగు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తున్నాను. ఆదివారం వడగండ్ల వర్షంతో సుమారు 60శాతం పంట నీటిమట్టమయింది. వరి గింజలు మడిలో పడిపోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాను.

అధికారులకు ప్రాథమిక నివేదిక అందించాం

ఎడవల్లి గిరిప్రసాద్ (వ్యవసాయ అధికారి)

మండల పరిధిలోని అక్కనపెల్లి, అమ్మనబోల్ క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామాలు అక్కెనపల్లి, చిప్పలపల్లి, చిన్న తుమ్మలగూడెం, భాజకుంట, పల్లెపాడు, అమ్మనబోలు గ్రామాలలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకి పంట నష్ట తీవ్రత శాతం 20 నుంచి 30 లోపుగా నిర్ధారణ చేశారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్ ఏఈఓలు ఝాన్సీ శిరీషలతోపాటు అక్కనిపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, అమ్మనబోలు సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, తుమ్మలగూడెం సర్పంచ్ దాసరి రాజు, ఆయా గ్రామాల ఎంపీటీసీలతో కలిసి సోమవారం ఆయా గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని ప్రాథమిక నివేదికను సిద్ధం చేసి అధికారులకు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఈమధ్య కురుస్తున్న అకాల భారీ వర్షాలు, వడగళ్ల వానకు వరి మాగానుల్లో పేరుకుపోయిన నీటిని ఎప్పటికప్పుడు తీసివేస్తూ అలాగే కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలని వీలైతే చైన్ మిషన్ల ద్వారా కోయించుకుని వరి ధాన్యాన్ని మీకు సంబంధించిన కల్లాలలో భద్రపరచుకొవాలని సూచించారు.

430 ఎకరాల్లో తోటలు ధ్వంసం

మండల పరిధిలోని అక్కనపల్లి, అమ్మనబోలు, గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలులతో తోటలు ధ్వంసమయ్యాయి. మామిడి తోట 80 ఎకరాలు, నిమ్మ 300, కూరగాయలు 50, బొప్పాయి 5, జామ 5 ఎకరాల తోటలు ధ్వసమైనట్టు నకిరేకల్ నియోజకవర్గం ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్ పేర్కొన్నారు.

నకిరేకల్ పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా విద్యుత్ స్తంభాలు, డ్రయినేజీ నిర్మాణ



పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. అనంతరం పట్టణానికి చెందిన గంధ మల్ల సత్తయ్యకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 53 వేల చెక్కును అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వృథాగా పోతున్న మంచినీరు

• పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీపరిధిలోని 13వ వార్డులో ఐదు రోజులుగా మంచినీటి పైపులను లీకేజీ కావడం మూలంగా నీరు వీధుల్లో ఏరులై పారుతున్న సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ వార్డు ప్రజలు తెలిపారు.అసలే ఒక పక్క మంచి నీటి కొరత మూలంగా రెండు రోజుల కోసారి రావడంతో పాటు పైపులైను లీకేజీ మూలంగా వృథాగా పోతున్నా యని ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి పైపులు మరమ్మతు చేసి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.

సురభి వెంకటేశ్వరరావు ఆశయాలు సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సురభి వెంకటేశ్వరరావు ఆశయాలు సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం అనంతగిరి మండలపరిధిలోని శాంతినగర్‌లో సురభి వెంకటేశ్వ రరావు సంతాపసభలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాపోలు సూర్య నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జుట్టు కొండబసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, సురభి లక్ష్మీ, సాథే కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సర్పంచ్, సీపీఐ నాయకులు బద్దం కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా నాయకులు కేవీరెడ్డి, వేటుకూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.





మల్లుస్వరాజం జ్ఞాపకార్థం అన్నదానం

నవతెలంగాణ-చివ్వెంల

సీపీఐ(ఎం) ప్రముఖ నాయకురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం దురాజ్‌పల్లిలోని ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు పాదూరి కరుణ అన్నదానం నిర్వహించారు.మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ తుపాకీ చేతబట్టిన తొలిమహిళ మల్లు స్వరాజ్యం అన్నారు.భూస్వాముల కుటుంబంలో పుట్టిన ఆమె నిజాంసర్కారుకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.దొరల దురహంకారంపై తన పాటలతో ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిడమర్తివేణు, బొప్పానివెంకన్న అనిల్, కిషోర్, ప్రభాకర్, రాహుల్, మధు తదితరులు పాల్గొన్నారు.



రక్తహీనతపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పోషణ్ హుజూర్‌నగర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో సోమవారం గర్భిణులకు,కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మీ మాట్లాడారు.బాలికలు,గర్భిణులకు రక్తహీనత వల్ల వచ్చే అనర్థాలను వివరించారు.రక్తహీనత రాకుండా ఉపయోగించాల్సిన చిరుధాన్యాల వాడకం గురించి,రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరించారు.స్థానిక ఆర్‌బీఎస్‌యూ వారి సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న బాలికలకు బాలింతలకు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి తెలిపారు.మైనారిటీ పాఠశాల ఎండి రెహనాభేగం మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడేవారు గుడ్లు,పాలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-అర్వపల్లి

సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గ గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం ఆవరణలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడారు.అంతకుముందు పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు.శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నేటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై,తుంగతుర్తి నియోజకవర్గం కాళేశ్వరం జలాలను ప్రజలకు అందించి నియోజకవర్గం సస్యశ్యామలం చేశామన్నారు.కార్యకర్తలు అందుబాటులో ఉండి కృషి చేస్తూ ఉంటానన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.5కోట్ల నిధులు తీసుకొచ్చామన్నారు.సొంతఖర్చులతో ఆలయ గోపురం నిర్మించామన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆత్మీయ సమ్మేళనం ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లాఅధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్య, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్,పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాదాయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పంది నర్సయ్య, సూర్యాపేట జెడ్పీటీసీ జీడీ భిక్షం, మరిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మెరిశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు.



క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ వద్ద భూతం ఉమేష్‌యాదవ్ క్రికెట్ క్రీడాకారులకు తన వంతు సహాయంగా రూ.12 వేల విలువ గల క్రీడా దుస్తులను, రెండు బ్యాట్లను అందజేశారు.అనంతరం ఉమేశ్‌యాదవ్‌ను క్రికెట్ క్రీడాకారులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఉమేశ్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు చింతకింది కిషోర్, పోరెల్ల వెంకన్న, బుడిగే మను,నీరటి నవీన్, నీరటి ప్రవీణ్, కొడారి సాయి, మేకల ప్రశాంత్,పల్లేరుల వెంకటేష్, గొడుగు నవీన్, చిత్తలూరు గణేష్, మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం రైతుల కోసమే పనిచేస్తున్నాం

చిలుకూరు : నిరంతరం రైతుల కోసమే పనిచేస్తున్నామని బేతవోలు సొసైటీ చైర్మెన్ భాష్యం సైదులు అన్నారు.సోమవారం మండలంలోని బేతవోలు సొసైటీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.సొసైటీ సంఘం నిరంతరం రైతుల కోసమే పనిచేస్తుందని ,వారి సహాయ సహకారాలతోనే సంఘం ముందుకు కొనసాగుతుందన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో రైతులకు రుణాలివ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారుఈ కార్యక్రమంలో ఆ సంఘం వైస్‌చైర్మెన్ అక్కినపల్లి జానకి రామాచారి, సంఘం సభ్యులు, సంఘం సీఈవో పాషా పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎఫ్‌సీఐ నింబధనలను పాటిస్తూ జిల్లాలోని మిల్లర్లుకు కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎఫ్‌సీఐ,అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎంఆర్ ఆలస్యానికి గల కారణాలను మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో గోడౌన్ల కొరత, ట్రాన్స్‌పోర్టు సమస్యలతో సీఎంఆర్ ఆలస్యం అవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో సాధించలేక పోతున్నారని, కొంతమంది మిల్లర్లు వలన మిగతావారు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మిల్లర్లు సీఎంఆర్ నిబంధనలు పాటిస్తూ సకాలంలో బియ్యం అందించాలన్నారు.జిల్లాలో వరి ధాన్యం అధికంగా ఉన్నందున బియ్యం కోసం ప్రత్యేక గోడౌన్ ఏర్పాటు చేసి దిగుమతి ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మిల్లర్లు, ఎఫ్‌సీఐ అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ యస్ మోహన్‌రావు, ఎఫ్‌సిఐ డివిజనల్ మేనేజర్ వరుణ్ సుద్, మేనేజర్ వాగ్యానాయక్, డిఎం సివిల్ సప్లయ్ రాంపతి, సూర్యాపేట రైస్‌మిల్లుల అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కుమార్తె పాదూరి కరుణ సోమవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తాను చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు తనవంతు సేవ చేయాలనే ఆలోచనతో, తల్లిదండ్రులు, మల్లు స్వరాజ్యం, మల్లు వెంకటనర్సింహారెడ్డిల స్ఫూర్తితో వారి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులు 100 మందికి స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశానన్నారు.తన బాల్యంలో తల్లిదండ్రులు ప్రజాపోరాటం, ఉద్యమాలు, పార్టీ కార్యక్రమాలలో తీరిక లేకుండా వున్న సమయంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తనకు విద్యాబుద్ధులు నేర్పడం వల్లనే,నేడు తాను సమాజానికి సేవ చేస్తున్నానని తెలిపారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బూట్లు, టైలు, బెల్ట్ లను కూడ జూన్‌లో ప్రారంభంలో అందజేస్తానని చెప్పారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం స్థల సేకరణలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. తన భార్య మల్లు లక్ష్మీని గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, గ్రామంలో బొడ్రాయి పండుగను, బోనాల పండుగ నిర్వహణతో పాటు, రోడ్లు డ్రెయినేజీల నిర్మాణం, స్కూల్ భవన నిర్మాణంతో పాటు వలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను తన సోదరి పాదూరి కరుణ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటి, అనంతరం ఆలేటిఆటంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి,వార్డు కౌన్సిలర్ ఎడ్లగంగా భవాని వీరమల్లు యాదవ్,ముత్యాల పిచ్చయ్యగౌడ్, మేకనబోయిన శేఖర్, గుర్రం వెంకటరెడ్డి, గుడిసె వెంకటేశం, ఎలుగూరి సిద్దు, బ్రహ్మాచారి, విద్యార్థుల తల్లిదండ్రులు,స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కలకోవలో మత్స్యకార్మిక విజయోత్సవ సభ

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని కలకోవ గ్రామంలో సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మత్స్యకార్మిక విజయోత్సవ సభను నిర్వహించారు.మార్చి14న జరిగిన మత్స్య సహకార ఎన్నికలో సీపీఐ(ఎం) ఘన విజయం సాధించిన విషయం విధితమే.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అ నంతు గురవయ్యను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గురవయ్యతో పాటు కమిటీ సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య విజయోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు.మత్స్య సహకార ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని ప్రలోభాలు పెట్టి గురిచేసిన వాటిని తిప్పికొడుతూ సంఘం సభ్యులు ఐక్యంగా నిలబడి అధికార పార్టీ ఎత్తులను జిత్తులను తిప్పికొట్టారని తెలిపారు.మత్స్య సహకార సంఘాన్ని ఎన్నికల్లో సీపీఐ(ఎం) గెలవడం ప్రత్యర్థులకు చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. పట్టుదలతో ఎన్నికల్లో గెలిచిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, పార్టీ మండల నాయకులు ఎస్‌కె సైదా, వీరబోయిన వెంకన్న, బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, ఉపేందర్, గోపయ్య, మంగయ్య, కృష్ణారెడ్డి, వెంకటాద్రి, వెంకటకోటమ్మ, సతీష్,వెంకన్న, ధర్మయ్య పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచరంగస్థల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రపంచ రంగస్థలం సందర్భంగా స్థానిక గాంధీపార్క్ సెంటర్‌లో సీనియర్ కళాకారులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థలం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ కళాకారులు మాట్లాడుతూ గాంధీపార్క్ సెంటర్ లో కళారంగానికి కావాల్సిన అన్ని సదుపాయాలు సమకూర్చి రంగస్థలం ప్రదర్శనకు ఉపయోగించే విధంగా ప్రభుత్వం చేయాలన్నారు.అంతరించిపోతున్న కలలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్హులైన కళాకారులకు ఇండ్లు, స్థలాలు, పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం రంగస్థలం కళా కేంద్రాలకు కార్వాన్‌లను, రంగస్థలం సంగీత పరికరాలను,ఇతర సామగ్రిని సమకూర్చి కళారంగాన్ని ప్రోత్సహి ంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బాచిమంచి కొండయ్య, చప్పిడిభిక్షం, ధూళిపాల రామకృష్ణ, బత్తిని మల్లయ్య, గోవింద్, కొట్టు బాబు, భద్రాచలం ,జి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.జాన్, సైదా, అన్నమ్మ, గొట్టె చంద్రయ్య, రాజు, గుండా రమేశ్, జేవీఎల్ పాల్గొన్నారు.





నేను దరఖాస్తులు తీసుకోను

సూర్యాపేటకలెక్టరేట్ : జిల్లాలో డబుల్ బెడ్ రూమ్‌ఇండ్ల సర్వే చేయగా కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం లేదని తెలుసుకొని వారి దరఖాస్తులను సోమవారం కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్‌లో సీఐటీయూ టౌన్ కార్యదర్శి మామిడి సుందరయ్య ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం గురించి అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు దరఖాస్తులను తీసుకోవాలని అడుగగా నేను తీసుకోనని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోవాలనడం దుర్మార్గమైన చర్య అన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తులను కంప్లైంట్‌లను స్వాగతించాల్సింది పోయి టైం అయిపోయింది నేను తీసుకోనని అనడం సరికాదన్నారు. బాధ్యతా యుతమైన పదవిలో ఉండి పేదలను, కార్మికులను అవమానించడం సరికాదన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలు తీర్చడానికి ఉన్నారని, బాధ్యతలను మర్చి పోవడం సబబు కాదన్నారు.ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రానికి చెందిన నల్లపాటి పాండురంగారావు వర్ధంతి సందర్భంగా సోమవారం వారి కుమారుడు గ్రంథాలయ చైర్మెన్ నాగేశ్వరరావు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాలు కూడా 10 తరగతి విద్యార్థు లకు పరీక్ష మెటీరియల్ అందజేస్తామని తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాల బరాఖత్ గూడెం కలకోవ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివే 180 మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పీఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, పెనుకొండ వెంకటదుర్గాప్రసాద్, విశ్రా తి ప్రదానోపాధ్యాయురాలు ఓరుగంటి రవి,చిల్లంచర్ల నాగరాజు,వార్డుసభ్యురాలు నల్లపాటి శ్వేత,నల్లపాటి విజయకుమారి,శెట్టిగిరి పాల్గొన్నారు.



త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

త్వరలోనే కేంద్ర, రాష్ట్రాల్లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.మండలంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర భాగంగా శనివారం చెట్ల ముకుందాపురం, చిన్న సీతారాంతండా, పెద్ద సీతారాంతండాలలో కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశవ్యాప్త పర్యటన చేపట్టి తిరుగులేని నాయకునిగా అవతరించాడన్నారు.దాన్ని చూసి ఓర్వలేకనే బీజేపీ ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసు పెట్టి పార్లమెంట్‌లో సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, నాయకులు యాట ఉపేందర్, కుందూరువెంకటరెడ్డి, రణబోతు శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, నామ ప్రవీణ్, వలదాసు దేవేందర్, వాస వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, జిడ్డయ్య, బానోత్, శంకర్, రమేష్, లకుపతి తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'తో పేదల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-నూతనకల్

కంటి వెలుగుతో పేదల జీవితాలలో వెలుగు నింపుతుందని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాలదామోదర్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని పెద్దనెమిల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాటి రామస్వామి, ఎంపీటీసీ సుర్కంటి జానమ్మ, ఉపసర్పంచ్ మధు,ఎంపీడీఓ ఇందిర, మండల వైద్యాధికారి కీసర ఆశ్రితరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినోద, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు యాసఎల్లారెడ్డి,ఆరోగ్యసిబ్బంది కరుణసాగర్, బిందు,తారమ్మ,లక్ష్మమ్మ ఉమారాణి పాల్గొన్నారు.

మదర్‌డెయిరీ సబ్సిడీలను పాడి రైతులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

నార్మల్ మదర్ డెయిరీ ఇచ్చే సబ్సిడీలను పాడి రైతులు వినియోగించుకోవాలని మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి అన్నారు .సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో పాడి రైతులకు నార్మల్ మదర్ డెయిరీ వారి సహకారంతో ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం డైరెక్టర్లు అనసూయ, మహేందర్ ,ఎల్లయ్య ,చంద్రమౌళి ,శంకర్ రెడ్డి, పెద్దాపురం ,సోములు ,కలమ్మ ,వేతన కార్యదర్శి సురేందర్ రెడ్డి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ ఒక్కరోజు దీక్ష

ఆలేరు టౌన్ : టీపీసీసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు, ఏఐసీసీ జాతీయ నాయకులు, పార్లమెంటు సభ్యులు గా ఉన్న రాహుల్ గాంధీ పై బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంపీగా అనర్హత వేటు వేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం వేణు కాంప్లెక్స్ ఆవరణలో కాంగ్రెస్ ఒకరోజు దీక్ష టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆలేరు నియోజకవర్గంలోని ,యంపిపిలు,జడ్పిటిసిలు, సర్పంచ్లు,యంపిటిసిలు, పట్టణ, మండల అధ్యక్షులు,అన్ని గ్రామాల, గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు

దుంపల మల్లారెడ్డి స్మారక భవనం రేపు ప్రారంభం

- రాత్రింబళ్లు పనిచేస్తున్న కార్మికులు
- పనిలో పూర్తిగా నిమగ్నమైన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ
- దాతలకు అభినందనలు



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దుంపల మల్లారెడ్డి పేరుతో ఆయన స్మారకార్థం నిర్మించిన భవనం నిర్మాణం పూర్తయ్యింది. నేడు భవనాన్ని సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య ప్రారంభించనున్నారు. భవనం పూర్తి చేయడంలో దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ పనులకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ, పట్టణ,మండల కమిటీలు పూర్తి సహకరించాయి. ఐదు గదులు, ఐదు షాపులు, మీటింగ్ హాల్, స్టోర్ రూంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించారు.

విజ్ఞాన,శాస్త్రీయ భాండాగారం

దుంపల మల్లారెడ్డి స్మారక భవనం విజ్ఞాన, శాస్త్రీయ భాండాగారంగా రూపు రుద్దుకోనున్నది. ఐదేండ్లుగా దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు . గ్రంథాలయం ఏర్పాటు చేయడంతో పాటు అనేక సెమినార్లు నిర్వహించారు. ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఉచితంగా కరాటేశిక్షణ విద్యార్థులకు అందజేశారు. నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడ్డది. అందులో భాగంగా సుందరయ్య భవన్‌లో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశారు. ఆ సమయంలోనే తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటయోధుడు దుంపల మల్లారెడ్డి చేసిన సేవలను గుర్తించి ఆయన పేరు మీద నూతనంగా ట్రస్ట్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సీఐటీయూ (కార్మిక) నాయకుడు అందరికీ సుపరిచితుడు తిరందాస్ గోపి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తిరందాసు గోపి పేరుతో మరో మరో ట్రస్టు ఏర్పాటు చేశారు. ఈ రెండు ట్రస్టుల ఆధ్వర్యంలో ఎన్నో శిక్షణా కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు, వైద్య చికిత్సలు ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో పేదలకు ఆహారం అందజేశారు.

జనరిక్ మెడికల్ హాల్ ఏర్పాటు

దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవన సముదాయంలో దుంపల మల్లారెడ్డి పేరుతో జనరిక్ మెడికల్ హాల్‌ను అన్ని అనుమతులతో ఏర్పాటు చేశారు. ఆ మెడికల్ హాల్‌ను నేడు 28నప్రారంభించనున్నారు. జనరిక్ మందుల అతి తక్కువ ధరలు, నాణ్యత, లభించు సేవలను వివరిస్తూ ఎస్వీకే హైదరాబాద్ ఇన్‌చార్జ్ వినయ్ కుమార్‌తో అవగాహనా సదస్సు నిర్వహించారు.

రాత్రింబవళ్లు కార్మికుల పని ..

దుంపల మల్లారెడ్డి స్మారక భవనం ప్రారంభంనేడు ప్రారంభం కానుండడంతో దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ తిరందాసు గోపి ట్రస్ట్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తాపీ, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, కార్పెంటర్, బండలు,రంగులు వేసే కార్మికులు రాత్రి పగలు పనిచేస్తున్నారు. వారం రోజులుగా వారు చేస్తున్న వేగవంతమైన పనులు చూసి బంజారాహిల్స్ లోని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దుంపల మల్లారెడ్డి స్మారకార్థం అత్యాధునిక భవన నిర్మాణానికి సహకరించిన దాతలకు, అనుమతులు ఇచ్చిన వారికి, మహా కార్యక్రమంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ దుంపల మల్లారెడ్డి ట్రస్టు చైర్మెన్ గూడూరు అంజిరెడ్డి, కార్యదర్శి ఎండి .జహంగీర్, ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణంలో పాలుపంచుకున్న తాపీ మేస్త్రి తన్నీరు శ్రీనివాస్‌కు, ఇతర కార్మికులకు విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ ట్రస్టుద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలను సంఘటిత పరిచేందుకే సీపీఐ(ఎం) జన చైతన్య బస్సు యాత్ర

- జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ- ఆలేరుటౌన్

దేశవ్యాప్తంగా మతోన్మాద బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ , సిపిఐఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను సంగటిత పరిచేందుకే జన చైతన్య బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బస్సు యాత్ర సన్నాహక సమావేశంలో హాజరై మాట్లాడుతూ 8 ఏండ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న తప్పుడు విధానాలు, కారుపోరేట్ విష సంస్కృతి, మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను గందరగోళ పరుస్తుంది అన్నారు. దేశ సంపదను ధనవంతులకు దోచిపెడుతున్నది, నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. బీజేపీ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రజలలోకి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపుమేరకు మూడు చోట్ల నుండి బస్సు యాత్రలు ప్రారంభమయ్యాయన్నారు. అదిలాబాద్ నుండి ప్రారంభమైన జన చైతన్య బస్సు యాత్ర నేడు ఉదయం 9 గంటలకు ఆలేరు పట్టణానికి ప్రవేశిస్తుందన్నారు. పార్టీ శ్రేణులు సుమారు 200 మంది బస్సు యాత్రకు ఘన స్వాగతం పలకనున్నరన్నారు. ఆలేరు పట్టణ శివారు నుండి ఆలేరు పట్టణంలో సైకిల్ మోటార్లపై ప్రదర్శన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆలేరు పట్టణం నుండి తిరిగి 11 గంటలకు ర్యాలీగా భువనగిరి పట్టణం రైల్వే స్టేషన్ వరకు చేరుకుంటుందన్నారు. మహా ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు బహిరంగ సభ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఏకమై, రాబోయే ఎన్నికలలో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

ప్రజలపై పన్నుల భారం మోపుతూ పేదలను మరింత పేదలుగా మార్చుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి స్మారక ట్రస్ట్ భవనం నిర్మాణం పూర్తయిందని, భవన ప్రారంభంతోపాటు ,జనచైతన్య యాత్ర బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు ఎంఏ ఇక్బాల్, దుప్పటి వెంకటేష్, సీనియర్ నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు చేన్న రాజేష్, కాసుల నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి :యాదాద్రి భువనగిరి జిల్లాలో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జనచైతన్య సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ పార్టీ చేపట్టిన జనచైతన్య యాత్ర నేడు మంగళవారం ఉదయం 11.00 గంటలకు భువనగిరి రైల్వే స్టేషన్ చేరుకుంటుందన్నారు.. అక్కడి నుండి సిపిఐ(ఎం) జిల్లా కార్యాలయం వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, అమరజీవి దుంపల మల్లారెడ్డి పేరున నూతనంగా నిర్మించిన స్మారక భవనం ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు అనంతరం సుందరయ్య భవనం ఆఫీస్ గ్రౌండ్ లో బహిరంగంగసభ జరుగనున్నదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రారంభకులుగా సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు , స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి , కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు , రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాత్ర రథసారధి ఎస్ వీరయ్య , మిర్యాలగూడెం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి , నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు.

తెలంగాణాలో రైతే రాజు

- కోటీ47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడితో రికార్డ్
- సమైక్య రాష్ట్రంలో తెలంగాణ దిగుబడి 40 లక్షల మెట్రిక్ టన్నులే
- తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండే 47 లక్షల దిగుబడి
- ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే వ్యవసాయానికి ఆదరణ
- సాగర్ ఎడమ కాలువ నుండి వరుసగా 16వ పంటకు నీటి విడుదల
- దేశంలో వ్యవసాయ రంగం మళ్ళీ చిగురిస్తున్నదంటే అది కేసీఆర్ ద్వారానే
- మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ - భువనగిరి

దండగ అనుకున్న వ్యవసాయం తెలంగాణలో పండగగా మారిందని అన్నారు. భారతదేశంలో వ్యవసాయం మళ్లీ చిగురిస్తున్నదంటే అది తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే సాధ్యమైందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. వలిగొండ మండల కేంద్రంలో రూ.కోటి 56 లక్షలతో నిర్మించబడే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. భువనగిరి పట్టణంలో 75 లక్షల నిధులతో నిర్మించే 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రైతు సేవా కేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 52 లక్షల 85 వేల నిధులతో దీనదయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ లైవ్లీ హుడ్ మిషన్ ద్వారా నూతనంగా నిర్మించిన పట్టణ నిరాశ్రయుల వసతి భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. తదుపరి 2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మితమైన జిల్లా గ్రంథాలయ భవనానికి ఆయన ప్రారంభోత్సం చేశారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఒక కోటి 56 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లడుతూ గత ప్రభుత్వాలు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు సరైన చేయూత ఇవ్వలేదని, తద్వారా వ్యవసాయ రంగం దెబ్బతిన్నదన్నారు. రైతుల ఆశలు దెబ్బతిన్నాయన్నారు. రైతుకు పిల్లనివ్వలేని దుస్థితి అప్పుడు నెలకొన్నదన్నారు. వ్యవసాయం చేస్తున్నా అంటే భయపడి సిగ్గుపడే రోజుల నుండి కాలర్ ఎగరేసి మేము చేస్తున్నది వ్యవసాయం అని చెప్పుకుని మురిసే వాతావరణం నెలకొందన్నారు. ఐటీ రంగంలో ఉన్నవారు కూడా తిరిగి ఊరి బాట పట్టారని, అందుకు ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలే దోహదపడ్డాయన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాకే కోటి 47 లక్షల ధాన్యం దిగుబడితో రికార్డ్ సృష్టించిందన్నారు. సమైక్యాంధ్రలో తెలంగాణా ప్రాంతం నుండి కేవలం 40 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడికే పరిమితం కాగా, ఇప్పుడు కేవలం ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండే 47 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. అయినా రైతు వ్యవసాయం గురించి ముఖ్యమంత్రి మనసులో తెలియని వెలితి ఉందన్నారు. కష్టానికి, పెట్టుబడికి సరిపడా రైతు దిగుబడి సాధించలేకపోతున్న బాధ ముఖ్యమంత్రిని వెంటాడుతుందన్నారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపినప్పుడు మాత్రమే ఎకరాకు మూడు లక్షల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కూరగాయలు మొదలు అనేక ప్రత్యామ్నాయ పంటలు ఉన్నప్పటికీ మూస పద్ధతిలో వ్యవసాయానికి రైతు అలవాటు పడ్డారన్నారు. తెలంగాణా ఏర్పడితే రైతును రాజును చెయ్యొచ్చు అన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అయితే నెరవేరిందని, అదే రైతు మరింత సుసంపన్నం కావాలి అన్నదే ముఖ్యమంత్రి తపన అని అన్నారు. సమైక్యాంధ్ర పాలనలో సాగర్ ఎడమ కాలువ కింద భూములకు వరుసగా మూడు మార్లు నీళ్లు విడుదల చెయ్యలేని దుస్థితి నుండి తెలంగాణా ఏర్పడ్డాక వరుసగా 16 సార్లు నీటిని విడుదల చేసుకున్నాం అంటే ముమ్మాటికి అది ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతనేనని ఆయన కొనియాడారు. రాష్ట్రం ఏర్పడ్డాకే వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించామని, మరింత పురోగతిని సాధించేందుకే ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా పేరు ప్రపంచ చిత్రపటంలో మారుమ్రోగుతుందన్నారు. అందుకే వలసలకు కేరాఫ్ గా నిలిచిన మహబూబ్ నగర్, నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన రైతులు వాపస్ రావడమే కాకుండా దేశం నలుమూలల నుండి తెలంగాణాకు వలసల ప్రవాహం జోరందుకుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో వరి నాట్ల కోసం సరిహద్దున కర్నాటకతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్న వలసలే ఇందుకు నిదర్శనమన్నారు. ఆటోలు, ట్రాలీలు దాటిపోయి లారీలలో నాట్లు వేసేందుకు పొలాలు కోసేందుకు కూలీలు వలసలు వస్తున్నారు అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు మకుటం లేని మహారాజు గా వెలుగొందుతున్నారన డానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడ5 అమరేందర్ గౌడ్, రైతుబంధు సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సింగిల్ విండో చైర్మెన్ పరమేష్ రెడ్డి పాల్గొన్నారు.

కచ్చీరు భూమికి అక్రమంగా కట్టిన ప్రహరీని తొలగించాలి

- కచ్చీరు భూమిని అన్యాక్రాంతం నుండి కాపాడాలి
- సీపీఐ(ఎం) ధర్నా



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో ఉన్న కచ్చీరు భూమికి అక్రమంగా కట్టిన ప్రహరీని తొలగించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. చౌటుప్పల్ గ్రామం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు పట్టణంలో జరిగే అన్ని పండుగలు, గ్రామాభివృద్ధిపై జరిగే చర్చా వేదికగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి, రచ్చబండ వేదికలాగా కచ్చీరు భూమి ఉందన్నారు. కావాలని కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలతో అట్టి భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపారు. అక్రమంగా ప్లాట్లు చేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి, ఇట్టి కచ్చీరు భూమిని అక్రమార్కుల నుండి కాపాడాలని డిమాండ్‌చేశారు. భూమిని కాపాడని యెడల పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కచ్చీరు భూమి అన్యాక్రాంతం కాకుండా తన వంతుగా తక్షణ చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు దండ అరుణ్‌కుమార్, బత్తుల లక్ష్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతకింది పాండు, ఉష్కాగుల రమేశ్, శ్రీను, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, పాశం రామరాజు, తొర్పునూరి మల్లేశం, దేప రాజు, గుర్రం నర్సింహా, చీకూరి ఈదయ్య, బొడ్డు రాజు, నెల్లికంటి నర్సింహా, గుణమోని రాములు, పల్చం ఉత్తరయ్య, దాడి సురేందర్‌రెడ్డి, భావండ్లపల్లి స్వామి, కొత్త సత్తయ్య, ఎర్ర ఊషయ్య, బొమ్మకంటి కృష్ణ, గంజి రామచంద్రం, పర్నె ధర్మారెడ్డి, బిక్షపతి, శ్రీశైలం, మహేశ్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఆయన 54 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 41, మున్సిపాలిటీ 4, పంచాయితీ శాఖ 2, ఎస్సి కార్పోరేషన్ 2, రోడ్లు భవనాలు, ఫారెస్టు, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ, నీటిపారుదల శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళన సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అశోక్‌కు అదనపు కలెక్టర్‌చే సన్మానం

నవతెలంగాణ- ఆలేరు టౌన్



ఆలేరు పట్టణానికి చెందిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ అశోక్ కు నంది అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని , రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా సోమవారం కార్యాలయం ఆవరణలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై , డీఎస్ఓ, డిఎం, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు సర్వి వెంకటేశం , జిల్లా కోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, సివిల్ సప్లై హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

గజ స్తంభం ప్రతిష్ఠాపన



నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ సందర్భంగా సాయి సమితి ట్రస్ట్ అధ్యక్షులు అంకం ఉమేష్ ఆధ్వర్యంలో 33 ఫీట్ల గజ స్థంభం ప్రతిష్టాపించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో రాజయ్య , సోమిరెడ్డి, కొండల్, కృష్ణమూర్తి ,కొండల్ ,సత్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆలేరురూరల్:ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన పారుపల్లి ఐలమ్మ కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు సోమవారం పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన నరసయ్య, శేఖర్, పరశురాములు, నరహరి ,ఐలయ్య, రాజు ,నరసయ్య ,ఉప్పలయ్య, శ్రీకాంత్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



రామన్నపేట:అనారోగ్యం పాలై ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన రామన్నపేట పట్టణానికి చెందిన పేద కుటుంబాలైనా మోటే పద్మ, ఉగ్గే రాజు, బికాస బేగంలకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1.96 విలువ గల చెక్కులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగే నర్సింహ, నాయకులు రామిని రమేష్, జాడ సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ పొడిచేటి కిషన్, బొడ్డు అల్లయ్య, వార్డ్ సభ్యులు సయ్యద్ గఫూర బేగం, బలగొని శివ, అముధ లక్ష్మణ్, అస్లం బెగ్, అక్కేనపల్లి ప్రవీణ్, అమర్, కృష్ణ, ఉపేందర్, కదీర్, లింగస్వామి, తదితరులు ఉన్నారు.

విద్య, గ్రామాల అభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

- మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్య, గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ కృషి ఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. నోట్ బుక్స్, వాటర్ బాటిళ్లు, హార్లిక్స్ ప్యాకెట్లు, స్కూల్ బ్యాగులు, షు, సాక్స్ లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలి



ఆలేరుటౌన్ : అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందేలా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాణి మహిళలు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎండి. ఇద్రీస్ ఆలీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూలమ్మ , నాగమణి ,సరళ, అలిమ బేగం,బొద్దుల విజయ, భాగ్యమ్మ జాంగిర్ బి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్. సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు పట్టణం చెందిన మటన్ షాప్ నిర్వాహకుడు కటకం బాలరాజు (26) మటన్ షాప్ నిర్వహణలో అప్పుల అధికం అవ్వడంతో , అప్పులు తీర్చలేక, డౌన్ లైన్ 261, 20 22 మైల్ రాయి వద్ద సికింద్రాబాద్ నుండి కాజీపేట వైపు వెళ్లే గుర్తుతెలియని ట్రైన్ కిందపడి బలవన్ మరణానికి పాల్పడ్డట్టు తెలిపారు. మృతుడికి తండ్రి లేడు, ఒక అక్క కి వివాహం కాగా, వివాహం కావాల్సిన చెల్లె ఉన్నదన్నారు. తల్లి అనారోగ్యంతో ఉందని స్థానికులు తెలిపారు . ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఉపాధి హామీపై మండల స్థాయి ఓపెన్ ఫోరం

-హనుమాపురం గ్రామంలో మొక్కలకు నీళ్లు పోయడం లేదని ఆరోపణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఉపాధి హామీపై 2019 నవంబర్ నుంచి మార్చి 2022 వరకు నిర్వహించిన 2030 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ లో మొత్తం 15 కోట్ల 56 లక్షల 5 వేల 368 రూపాయల పనులు చేపట్టారు. అందులో కూలీలు పనిచేసినవి 11 కోట్ల 62 లక్షల 42 వేల 94 రూపాయలు, మెటీరియల్ వర్క్ 3 కోట్ల 93 లక్షల 63 వేల 274 రూపాయలు ఖర్చు చేశారు. భువనగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీలలో మార్చి 16 నుంచి 26వ తారీకు వరకు గ్రామస్థాయిలో సామాజిక తనిఖీ సభలు నిర్వహించారు. కాగా ఈ సామాజిలతానికి ఇద్దరు ఎస్ ఆర్ పి, 11 మంది డిఆర్పిలు, 21 మంది విఏస్సీలు పాల్గొన్నారు. గ్రామాలలో చేసినప్పుడు వారికి రోజువారీగా పనులు చేసే సందర్భంలో మాస్టర్లో సరైన పేర్లు నమోదు చేయకపోవడం, మాస్టర్ లో కలిగా ఉన్న పేమెంట్ చేయడం, పేరు నమోదు దగ్గర వైట్నర్ తో మరొక పేరు రాయడం, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం వంటివి,గ్రామాలలో ఎక్కువగా మొక్కలు చనిపోవడం వంటి గమనించినట్లు అధికారులు తెలిపారు. మండల స్థాయిలో ఓపెన్ ఫోరం ఏర్పాటుచేసిన ప్రజా ప్రతినిధులు నామమాత్రంగా హాజరు కాకపోవడం, ప్రజలు ఎవరు పాల్గొనకపోవడంతో నామమాత్రంగా సాగిందని విమర్శలు వెలుగుతున్నాయి. కాగా ఓపెన్ ఫోరం సందర్భంగా ఏర్పాటుచేసిన మైక్ సెట్ సరిగా పనిచేయకపోవడం, ఒకరు మాట్లాడింది ఇంకొకరికి వినపడకపోవడం ఇలాంటి సందర్భాలు ఉండడంతో అధికారులు ఇబ్బంది పడ్డారు. ఉపాధి హామీ మండల స్థాయి ఓపెన్ రాత్రి వరకు కొనసాగింది. భువనగిరి మండలం, హనుమాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో నర్సరీలో మొక్కలకు పోయడం లేదని వైస్ ఎంపిపి ఏనుగు సంజీవరెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి ఉపేందర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ నాగిరెడ్డి, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, విజిలెన్స్ అధికారి ఆదిత్య వర్ధన్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ అంజన్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్ ఫస్సి యుద్దీన్, జూనియర్ క్వాలిటీ కంట్రోలర్ నవీన్, ఎస్.ఆర్.పి ఝాన్సీ, అంబుడ్స్ మెన్ వీరమల్లు, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఏపీవో బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రాస్తారోకో

నవతెలంగాణ -ఆలేరుటౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో మాకు అన్యాయం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కోరుతూ మండల కేంద్రంలో సోమవారం మహిళలు రైల్వే గేట్ ఆవరణలో వార్డు కౌన్సిలర్ గుత శమంత రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అధికారులకు అధికార పార్టీ నాయకులకు, వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తహసీసిల్దార్ కార్యాలయం వద్ద ఛాంబర్ లో బైఠాయించారు. నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దారు ఎండి ఇద్రీస్ అలికి వినతి పత్రం అందజేశారు. సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఎగ్ బాల్, మొరిగాడి రమేష్, ఎండి సలీం మహిళలు చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపారు. పాల్గొన్నారు.

ఏప్రిల్ 3 నుండి పది పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ

ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 3 వ తేదీ నుండి ప్రారంభ కానున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 107 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడంతో పాటు పర్యవేక్షణ కోసం ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విధిగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

చెరుకు, కోమటిరెడ్డి వర్గీయుల మధ్య వర్గపోరు

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండలో మరోసారి టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుల మధ్య వర్గపోరు రాజుకుంది. సోమవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, మరికొంత మంది నాయకులు జిల్లా కేంద్రంలో దీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఊగిపోయిన పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, కోమటిరెడ్డి వర్గీయులు దీక్షా స్థలాన్ని వదిలివెళ్లారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య పరస్పరం చెరుకు, కోమటిరెడ్డికి మద్దతుగా నినాదాలతో హోరెత్తించారు. దీంతో దీక్ష పట్టుమని గంట కూడా నిర్వహించకుం డానే ముగిసింది. పార్టీ నాయకుల ఇరు వర్గాల మధ్య విభేదాలు ఉండడంతో కార్యకర్తలు నిరాశతో వెనుతిరిగారు.

విప్లవాల సమరయోధుడు అమరజీవి దుంపల మల్లారెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

కోటి మంది తెలంగాణ ప్రజలను ఉక్కు పాదముతో అణిచిపెట్టి వారి భావ, సంస్కృతులను కాలరాచి కరకు రాచరికం చేసినవాడు నిజం. ఆ పాలనపై తిరుగుబాటు చేసిన తెలుగు ప్రజలకు నేతృత్వం వహించినది నాటి కమ్యూనిస్టు పార్టీ నిజాంపై వారికి అండగా ఉన్న దొరలపై సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి అసమాన ధైర్యసహసాలతో ముందుకు దుక్కిన కొదమసింహాలు కమ్యూనిస్టులు. వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గెరిల్లా పోరాటాలు సాగించారు. నిజాం ప్రభుత్వ స్థైర్యాన్ని ఘోరంగా దెబ్బతీశారు. ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరకిషోరం దుప్పల మల్లారెడ్డి. ఆ పోరాటయోధుని వీర సాహసాలు జ్ఞాపకాలు నేటితరం తెలుసుకోవాల్సిందే. అ చరిత్ర అధ్యాయానికి పాఠ్య గ్రంథాలుగా నిర్ణయించిన వలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ సాయుధ పోరాటం భువనగిరి తాలూకా చరిత్రగా చెప్పవచ్చు. ఇది భావితరాలకు ఉపయుక్తమైన వీర గాథ ఉమ్మడి నలగొండ జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామానికి చెందినవారు దుంపలపల మల్లారెడ్డి. నిజామును వారి తాబేదారులైన భూస్వాములను, దేశముఖ్ లను ఎదిరించి పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడ్డ వైనం దుంపల మల్లారెడ్డి గారి చరిత్ర చూస్తే మనకు అర్థమవుతుంది. కాచారం సాయిరెడ్డి బుచ్చమ్మల రెండవ సంతానం దుంపల మల్లారెడ్డి. 1938 బాల్య దశలో గ్రామంలోని పాఠశాలలో చదువు నేర్చుకున్నాడు. దుప్పల మల్లారెడ్డి 13 సంవత్సరాలు వచ్చే నాటికి తండ్రి చెందాడు. పెంబర్తి పట్వారి వెంకట్రావు వద్ద సంబంధించిన రాతను మూడు సంవత్సరాల పాటు నేర్చుకున్నాడు. పట్వారి గుమస్తగా పనిచేశారు. ఆ సమయంలోనే తెలంగాణ ప్రజల్లో నిజాం నిరంకుశ పాలన మీద జమీందారు, భూస్వాములు వ్యవస్థ మీద వ్యతిరేక భావనలు జోరందుకున్నాయి. కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షతులయ్యాడు. ఆరుట్ల రామచంద్రారెడ్డి నిర్వహించిన రాజకీయ తరహాతులకు హాజరై కమ్యూనిస్టు విధానాలను తెలుసుకున్నారు. 1946లోనే గెరిల్లా శిక్షణ పొంది తన గ్రామమైన కాచారంలో నెలరోజుల పాటు1946లోనే గెరిల్లా శిక్షణ పొంది తన గ్రామమైన కాచారంలో నెల1946లోనే నెలరోజుల పాటు కాచారంలో గెరిల్లా శిక్షణ ఏర్పాట్లు చేశారు. ఆ గ్రామంలో జాగీర్దార్ కబ్జాల ఉన్న 20 గుంటల పెరడును ఇల్లు లేని ఎనిమిది కుటుంబాలకు అందజేశారు. మరో 20 గుంటలను దళిత కుటుంబాలకి ఇచ్చి గృహ వసతి కల్పించారు. సర్వేనెంబర్సర్వే 423లో 45 ఎకరాల రాయిబంచా భూమిని ఒక్కొక్కరికి 20 గుంటల చొప్పున 30 దళిత కుటుంబాలకు దళం సహాయంతో పంపిణీ చేశారు. 1947 వరకు కేంద్ర గెరిల దళంలోపనిచేసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో సొంతదళము తయారయింది. కేంద్ర దళము దుంపల మల్లారెడ్డికి అప్పగించిన బాధ్యతలన్నిటిని నిర్వర్తిస్తూ వచ్చారు. మాసాయిపేట, గౌరాయపల్లి రఘునాథపురం, ధర్మారెడ్డి గూడెం, సాదివెల్లి, కమటం గుడేం, బహుపేట, యాసోబుడం, తాళ్ల గుడేం గ్రామాలకు రక్షణ కల్పించ బాద్యతలను, ఆయుదాల సేకరణ, నిదుల సమీకరణ, సాయుధ శిక్షణ అప్పగించిన బాధ్యతలన్నిటిని నిర్వర్తిస్తూ వచ్చారు. పోలీస్ క్యాంపును ఎత్తివేయాలని సైదాపురంలో నిర్వహించిన ప్రదర్శనకు భయపడ్డా పోలీసులు ఆయుధాలను వదిలి వెళ్ళిపోయారు. దీంతో ఆ ఆయుధాలను దుప్పల మల్లారెడ్డి ధళం చేజిక్కించుకుంది. ఆ గ్రామంలో 80 ఎకరాల భూమిని బంచరాయని తెలిసి భూమిలేని వారికి అందజేశారు. 1948 దుంపల మల్లారెడ్డిని అరెస్ట్ చేసి విపరీతంగా కొట్టారు. మిల్ట్రీ క్యాంప్ లోనే ఉంచుకొని తరువాత ఇతర ప్రాంతాలకు తరలించి హింసకు గురిచేశారు.

కుంటుంభనికీ దూరమైన మల్లారెడ్డి

తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం తను చేసిన సాయుధ పోరాటంతో పోలిస్ ల నిర్బంధాలతో కుటుంబనికి దూరమయ్యారు. కొడుకు జాడ చెప్పమని తల్లిదండ్రులను,తమ్ముడు జాడ చెప్పమని తన అన్నలను ఎంత హింసించిన వారు చెప్పలేదు. ఆ బాధలు తట్టుకుంటూ దుంపల మల్లారెడ్డికి చేస్తున్న పోరాటానికి మద్దతు పలికారు. చిన్నతనంలోన మెదక్ జిల్లా గజ్వేల్లి తాలూకాలో ఖిల్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ వివాహం చేసుకున్నారు మల్లారెడ్డి ఆచూకీ కోసం అత్తమామలను విడిచిపెట్టలేదు పోలీసు మిలిటరీ లక్ష్మి తమ బంధువుల ఇంట్లో లో ఉంటూ మల్లారెడ్డికి పూర్తి సహాయ సహకారాల్ను అందించింది ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది భార్యను లక్ష్మిని పాపను చూడడానికి వెళ్లిన రెడ్డిని మిల్ట్రీ పట్టుకోవాలని చూసాక దుంపల మల్లారెడ్డి ఒకవైపు భార్య పాప మరోవైపు వెళ్లి తప్పించుకున్నారు అప్పటికే ఎన్కోసార్లు భార్య మూకల బా మిల్ట్రీ వాళ్ల హుంసలు చూసినామే పాపని ఎత్తుకొని పాప బతుకుతే చాలని వెంబడిస్తున్న మిల్ట్రీని తప్పించుకొని ఆలేరు రైల్వేస్టేషన్లో ఆగి ఉన్న రైల్లో పాపని వదిలిపెట్టి వెళ్ళిపోయింది ఆమేను నిర్బందించి ఆలేరు పోలీస్ క్యాంపులో నిరబదించి భర్త జాడ చెప్పమని త్రీవ చిత్రహింసలకు గురిచేశారు. భార్య లక్ష్మి టీబీ జబ్బుతో మృతి చెందింది. ఆమె అంతక్రియలకు దుబ్బలబల మల్లారెడ్డి 1951 లో కమ్యూనిస్టు పార్టీ ఆయుధాలను వదిలే ఎన్నికల్లో పాల్గొనాలని ప్రకటన విడుదల చేశారు 1953 వరకు దుంపల మల్లారెడ్డి అజ్ఞాతవాసంలోనే ఉన్నారు 1953లో అతను ఆలేరు పోలీస్ స్టేషన్కు వెళ్లి పార్టీ నిర్ణయం వరకు సరెండర్ అయ్యారు. అతను సరెండర్ అయినట్టు రికార్డులో చూపించకుండా పోలీసులు నిర్బంధించారు 1955 సెప్టెంబర్ 29న రాష్ట్ర అసెంబ్లీలో తుంపల మల్లారెడ్డి అరెస్టుపై హెూం మినిస్టర్ ను ఆరుట్ల రామచంద్ర రెడ్డి ప్రశ్నించారు.దింతో పోలిసులో కోర్టులో హజరు పర్చారు.

సీపీఐ(ఎం) అభివృద్ధి కృషి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గ భువనగిరి నియోజకవర్గంలోఆలేరు నియోజకవర్గ నియోజకవర్గంలో నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం దుంపల మల్లారెడ్డి కృషి చేశారు. భువనగిరి డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయం యొక్క ఆవశ్యకతన్ను క్యాడర్కు తెలిపి భవన నిర్మాణానికి కృషి చేయడంలో తన వంతు పాత్ర పోషించారు. ప్రజల పత్రిక ప్రజా శక్తి దినపత్రికను తన ఊపిరి ఉన్నంతవరకు చదివారు. ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలపై పూర్తి అవగాహన ఉండేది తెలంగాణ సాయుధ విప్లవ రైతంగ పోరాట వీరులు పుచ్చలపల్లి సుందరయ్య,రావినారయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి రామచంద్రారెడ్డి, కే.కృష్ణ ముర్తి,అరుట్ల కమలాదేవితో పాటు కమ్యూనిస్టు నాయకులకు మల్లారెడ్డి కి మంచి పెరు ప్రతిష్ట లు ఉండేవి. ఆయన మరణం పార్టీ కీ ప్రజలకు తీరని నష్టం.

ఉద్యమానికి వన్నేతెచ్చిన వీరుడు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

మహోజ్వల చరిత్ర కలిగిన వీర తలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటంలో భువనగిరికి వన్నెతెచ్చిన విరుడు దుంపల మల్లారెడ్డి అని కొనియాడారు. ఆయన స్మారకార్థం భువనగిరిలో నూతనంగా భవనం నిర్మించడం జరిగింది. ఈ భవనం ప్రజా అభ్యుధయానికి, సామాజిక సేవా వికాసానికి నిలయంగా ఉంటుందని అన్నారు. ఈ నెల28న దుంపల మల్లారెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా నరసింహ గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా ముద్దం నరసింహ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా తన పైన నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సుభిక్షం

నవతెలంగాణ-డిండి

కాంగ్రెస్ పరిపాలనలోనే దేశంలో సుభిక్ష పరిపాలన చేకూరుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో బాగంగా 20వ రోజు డిండి మండలంలోని సింగరాజుపల్లి, సింగరాజు పల్లి తండాలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు పోటీ పడుతూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అటు కేంద్రంలో బీజేపీ, ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీల పాలన అంతమొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, దొంతినేని వెంకటేశ్వరరావు, లక్పతినాయక్, భీముడునాయక్, జరుపుల లక్ష్మీతిరుపతినాయక్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్నా దినేష్, వంకేశ్వరం వెంకటయ్య, కేతావత్ భద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి, ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-వేములపల్లి



డీసీఎం, ఆటో ఢీకొని ఇద్దరు మృతి చెందగా, ఇద్దరు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని అన్నపురెడ్డి గూడ సమీపంలో అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన గొడ్డేటి మధులత, గొడ్డేటి నరసయ్య, గొడ్డేటి సోమమ్మ, గొడ్డేటి కోటేష్ లు మాడుగుల పల్లి మండలం పూసలపాడు గ్రామంలోని బంధువుల ఇంట్లో పుట్టినరోజు ఫంక్షన్ కి వెళ్లి ఆటోలో తిరిగి వస్తున్నారు. శెట్టిపాలెం సమీపంలోని ఆదిత్య మిల్లు నుండి రాంగ్ రూట్ లో అతివేగంగా వస్తున్న డీసీఎం ఢీకొనడంతో గొడ్డేటి మధులత(18) అక్కడికక్కడే మృతి చెందగ ,హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ గొడ్డేటి నరసయ్య(65) మృతి చెందాడు. సోమమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. డ్రైవర్ కోటేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. చనిపోయిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీను తెలిపారు.

ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రహ ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన కార్యక్ర మంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవ రెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ బోల్లపల్లి అశోక్, ఎంపీటీసీలు గార్దుల రజితలింగరాజు, చురకంటి జానమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాస ఎల్లారెడ్డి,కప్పల రామ్మూర్తిగౌడ్,సుర్కంటి మధు సూదన్‌రెడ్డి,కప్పల చంద్రశేఖర్, అన్నపరెడ్డి జనార్ధన్ పాల్గొన్నారు.



మహిళల భద్రతకు షీటీం భరోసా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మహిళల భద్రతకు షీ టీం భరోసాగా నిలుస్తుందని ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.ఎస్పీ ఎస్.రాజేంద్రప్రసాద్, డీఎస్పీ నాగభూషణం ఆదేశాల మేరకు మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంకు చెంది దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చెడువ్యసనాలపై, సైబర్ నేరాల బారిన పడకుండా ఆట, పాటల ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.యువత చదువుపై దృష్టి పెట్టాలని,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కోరికలను తీర్చాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం, షీ టీమ్స్, సూర్యాపేట షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్, హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి, కానిస్టేబుల్ శివరాం, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, సిబ్బంది కానిస్టేబుల్ మచ్చ ప్రవీణ్, యాసిన్, నాగేష్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్యచారి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

నవతెలంగాణ-కోదాడరూరల్

తండ్రి ప్రమాదంలో మృతి చెందడంతో వారికి కుమారులు లేకపోవడంతో కూతురే తలకొరివి పెట్టిన హృదయ విదారక సంఘటన పట్టణంలో సోమవారం జరిగింది.పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన పాండురంగాచారి ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా బస్సు ఢీ కొట్టిన సంఘటనలో మృతి చెందాడు.మృతునికి కుమారులు లేకపోవడంతో ఆయన కుమార్తె తలకొరివి పెట్టి తండ్రి రునం తీర్చుకున్నది.గుండెలనిండా బాధతో ఆ అమ్మాయి తలకొరివి పెట్టడం పట్టణ వాసులను కన్నీరు పెట్టించింది.స్నేహితుల బంధువుల అశ్రు నయనాల మధ్య పాండురంగా చారి అంతక్రియలు ముగిశాయి.

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన యల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి రూ.4లక్షలను సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా మంజూరు చేయించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా యల్లయ్య కుటుంబసభ్యులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

పేదలేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 243,244, 250లలో ఆరున్నర ఎకరాల ప్రభుత్వ భూమిలో 2018లో పేదలు గుడిసెలు వేసుకున్నారని, వారికి పట్టాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు గుడిసెలు వేసుకున్న పేదలతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసె వేసుకున్న ప్రతి పేదవాడికి 58 జీవో ప్రకారం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టా హక్కులు కల్పించి డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. నివాసం ఉంటున్న ప్రతివారికి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ఎస్. వెంకట్రావుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి మామిడి సుందరయ్య, గుడిసెవాసుల సంఘం నాయకులు వాసాపల్లయ్య,కర్నాకర్, రంగయ్య, లక్ష్మయ్య, ఎస్‌కె.జాన్‌బి, వాస ఎల్లయ్య హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

- **సమ్మర్‌యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి**
- **కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వేసవికాలం సమీపిస్తున్నందున సంబంధించి శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలోని ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, మోహన్‌రావుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు.శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై కలెక్టర్, అదనపు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో జరిగే జనరల్ బాడీ బడ్జెట్ సమావేశాలకు సంబంధిత శాఖ అధికారులందరూ పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. విశాఖ చాకల వారిగా చర్చించడానికి ఉన్న వాటిని శనివారం సాయంత్రం తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలని అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాక్‌డ్రిల్ నిర్వహించాలని,అగ్నిమాపక అధికారులకు తెలిపారు. జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.నీటి ఎద్దడి సమస్య లేకుండా ప్రతిరోజు తాగు నీరందించాలన్నారు. నర్సరీలలో మొక్కల సంరక్షణకు నీరు,షెడ్‌నెట్స్ ఏర్పాటు చేయాలన్నారు మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను మండల స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు చేయాలని, అలాగే తాసిల్దారులు, ఆర్డీవోలు, అదరపు కలెక్టర్లు జరుగుతున్న వర్కులను పరిశీలించి పనుల అంచనాలు, నిధుల కేటాయింపు వంటి విషయాలను పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు.పోషణ్ పక్వాడాపై డీడబ్ల్యూఓ జ్యోతి పద్మ వివరించారు. మండలాలలో ఎంపీఓలు, ఏపీఎంలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు,మంగళవారం సమావేశాలు ఏర్పాటు చేసుకుని పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.మిల్లెట్స్ వలన కలిగే ఉపయోగాలు వివరించాలన్నారు.కిశోర బాలికలకు చిరుధాన్యాలు బాగా తినేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతిరోజు బెల్లం,పల్లీలు, నువ్వులు తినేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 46 దరఖాస్తులు అందజేశారన్నారు.దీనిలో తహసీల్దార్లకు 27 దరఖాస్తులు వచ్చాయని, డీఆర్డీఏకు 8, డీడబ్ల్యూఓకు 3, ఆర్డీవో 1,కలెక్టరేట్ 4, ఎస్పీ ఆఫీస్ 1, జీజీహెచ్ 2 , సంబంధిత శాఖలకు తగు చర్యలు నిమిత్తమై దరఖాస్తులు అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





ఎదుర్కొనే ధైర్యంలేకనే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

నవతెలంగాణ-సూర్యాపేట

రాహుల్‌గాంధీని ఎదుర్కొనే ధైర్యం లేక ఆయనపై కేంద్రం కుట్ర చేసి అనర్హత వేటు వేసిందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి విమర్శించారు.రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో వేసిన అనర్హత వేటును తీవ్రంగా ఖండిస్తూ బీజేపీకి వ్యతిరేకంగా సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం పార్లమెంట్ చరిత్రలో చీకటి దినమని,భారత ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చన్నారు.ఆయన ఇటీవల కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4000 కిలోమీటర్లు భారత్ జోడో మహాయాత్ర పూర్తి చేసి పార్లమెంట్‌లో అడుగు పెట్టి మోడీ,ఆదాని విదేశీ పర్యటనపై దేశ ప్రజలకు తెలియజేస్తే అధికార మదంతో రాజకీయ కుట్రపన్ని కేసులు వేయడం సిగ్గు చేటన్నారు.గుజరాత్‌లో మోడీ పరువు నష్ట దావా కింద వేసిన కేసుకు సూరత్ కోర్టు రెండేండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన క్షణమే 24 గంటలు గడవముందే లోక్‌సభ నుంచి ఉత్తర్వులు రావడం పార్లమెంట్‌లో అనర్హత వేటు వేయడంలాంటివి మోడీ,అమిత్‌షా అధికారానికి లొంగి తీర్పునివ్వడం ప్రజాస్వామ్య విలువలను అణచివేసే ధోరణినికి గురైనట్టేనన్నారు.ఎన్ని కేసులు వేసినా,ఎంత ఇబ్బంది పెట్టినా వెనుకడుగు వేయని నాయకుడు రాహుల్‌గాంధీని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణరెడ్డి, చకిలం రాజేశ్వరరావు, కక్కిరేణిశ్రీనివాస్, అంజద్‌అలీ, మాణిక్యం, నరేందర్‌నాయుడు,వీరన్ననాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 63 మంది విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు,పరీక్ష కిట్లను అందజేసి మాట్లాడారు.ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు రమేశ్‌గౌడ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,గౌడిచర్ల సత్యనారాయణ,కటకంవెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్, గోపగాని శ్రీనివాస్, ముత్యాల వెంకన్న, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రేకులు ఫెయిలై కారు పల్టీ

నవతెలంగాణ-చివ్వెంల

బ్రేకులు ఫెయిల్ కావడంతో కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని అక్కలదేవిగూడెం శివారు సోమవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బండమీది చందుపట్లకు చెందిన అన్నమనేని నవీన్ తన సొంత పనుల నిమిత్తం చందుపట్ల నుంచి సూర్యాపేటకు వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారి-365పై అక్కలదేవిగూడెం వద్ద బ్రేకులు ఫెయిల్ కావడంతో హోండా సిటీ కారు పల్టీ కొట్టి రోడ్డుకు అవతలి వైపు పడింది. ఆ సమయంలో సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు ఉన్న రోడ్డుపై వాహనాల రద్దు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నవీన్ సైతం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు.



దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చిలుకూరు

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో ముత్యాలమ్మ బొడ్రాయి మడేలయ్య దేవాలయాల నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.గ్రామ దేవతలు రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు కొండ సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్, చిలుకూరు సొసైటీ చైర్మెన్ అలసకాని జనార్దన్, సర్పంచ్ కొడారుబాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ ,నాగయ్య, మాజీ సర్పంచ్ కడియాల వెంకటేశ్వర్లు, కస్తూరి నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ బట్టు శివాజీనాయక్ పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే సొసైటీ లక్ష్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతుల శ్రేయస్సు కోసమే రైతు సేవా సహకార సంఘం సొసైటీ పనిచేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ఈమేరకు గడిచిన ఆరు నెలలలో సొసైటీ రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచామని తెలిపారు.వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందు బాటులో ఉంచనున్నట్టు తెలిపారు.తమ సొసైటీ గడిచిన ఆరు నెలలలో రూ.8 కోట్లకు పైగా టర్నోవర్ సాధించిందని తెలిపారు.అర్హులైన రైతులందరికీ రూ.4 కోట్లకు పైగా పంట రుణాలందిస్తామన్నారు.ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారందరికీ తప్పనిసరిగా పంట రుణాలిచ్చేందుకు కృషి చేస్తానన్నారు.ఇప్పటివరకు సొసైటీ లాభాల బాటలో పయనిస్తుందన్నారు.తమ సొసైటీ అద్దె భవనంలో నడుస్తుందని, ముున్ముందు సొంత స్థలాన్ని సేకరించి భవనం నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మెన్ మోడెం శ్రీలత ఉపేందర్,సొసైటీ డైరెక్టర్లతో పాటు సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి,మహేష్,ఉమేష్, రైతులు పాల్గొన్నారు.



టీఎస్పీటీఎస్సీ పేపరు లీకేజీ పాపం కేసీఆర్‌దే

ఆత్మకూరుఎస్ :టీఎస్పీటీఎస్సీ పేపర్ లీకేజీలో ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందని, ఆ పాపం కేసీఆర్‌దేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు.సోమవారం మండలపరిధిలోని ఏపూర్ గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షుడు పందిరి రామిరెడ్డి,కర్నాటి కిషన్ మన్మధరెడ్డి, సలిగంటి వీరేందర్,కర్నాకర్‌రెడ్డి, నవిలె లింగరాజు, మాధవరెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే సేవాభావం కలిగి ఉండాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థిదశ నుండే ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని,చక్కగా చదువుకుని పదో తరగతి పరీక్షల్లో మంచిమార్కులు సాధించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన్‌సుందర్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని బాలుర గురుకులపాఠశాల,సాంఘికసంక్షేమ గురుకులపాఠశాల, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, విద్యాభారతి పాఠశాల, మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేసి



మాట్లాడారు.విద్యార్థి భవిష్యత్‌కు పునాది పదో తరగతి విద్యార్థులేనన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులన్నారు.జ్ఞానం అనేది ఎవరి సొత్తు కాదని, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల్ని ఎవరైతే నిరంతరం అధ్యయనం చేస్తారో వారు విజ్ఞానవంతులుగా తయారవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు కొండరాజు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3న ఆత్మీయసమ్మేళనం

తుంగతుర్తి :ఏప్రిల్ 3న బీఆర్ఎస్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి గ్రామం నుండి కనీసం 200 మంది తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, మండల ప్రధానకార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ,మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి,మాజీ వైస్ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గునిగంటి సంతోష్, ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్,దేవాలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకన్న,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నాం

నవతెలంగాణ-చిలుకూరు

ప్రతిదినం గ్రామాభివృద్ధి కోసమే పాటుపడుతున్నామని మండలంలోని శీతలతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ మంగమ్మ సైదులు అన్నారు. సోమవారం ఆ గ్రామంలో సర్పంచ్‌ను, కార్యదర్శి అశోక్‌లను వార్డుసభ్యులు, గ్రామపెద్దలు సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు, శ్మశానవాటికలు,పల్లెప్రకృతివనం కాకుండా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య సహకారంతో పాఠశాలలో మూడుగదుల నిర్మాణం చేపట్టామన్నారు.ఈ క్రమంలోనే ఉత్తమ గ్రామపంచాయతీ,ఉత్తమ కార్యదర్శిగా అవార్డులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్,ఎంపీఓ పాండునాయక్,మాజీ సర్పంచ్ దూదియా, ఎంపీటీసీ కృష్ణ చైతన్య,వార్డుసభ్యులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని పునరుద్ధరించి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు.రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేసిన మోడీ నిరంకుశ విధానానికి నిరసనగా సోమవారం స్థానిక వాణిజ్య భవన్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు.రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలోని ప్రజలు బడుగు, బలహీన వర్గాలు మరియు మహిళలలో పెరిగిన ఆదరణను చూసి బీజేపీకి భయం పుట్టుకుందన్నారు.ఆదాని అక్రమంగా, అవినీతితో కొల్లగొట్టిన జాతి సంపద విషయాన్ని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించి, దీనిపైన విచారణకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని డిమాండ్ చేసినందుకు మోడీ కుట్రతో సభ్యత్వాన్ని రద్దు చేయించారని ఆరోపించారు.ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని మోడీ,ఒక కేసులో తీర్పు ఆధారంగా ఆగమేఘాల మీద రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.బీజేపీ ఇటువంటి పోకడలు మార్చుకోని పక్షంలో ఆ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు ముదిరెడ్డి రమణారెడ్డి,గట్టు శ్రీను,గోదాల రంగారెడ్డి, సైదిరెడ్డి, షఫీఉల్లా,వెలుగువెంకన్న, నామాప్రవీణ్, స్వామి నాయుడు,ఫారూఖ్, చొక్కయ్యగౌడ్,దేవేందర్,రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్ని రంగాలలో రాణించాలి

కోదాడరూరల్ :ముదిరాజ్‌లు అన్ని రంగాలలో రాణించాలని ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్‌రావు అన్నారు.సోమవారం పట్టణపరిధిలోని తమ్మర గ్రామంలో ఆ సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐకమత్యంతో వుండి సంఘం అభివృద్ధి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తమ్మనబోయినరామయ్య, మూసి శ్రీను, చేపల శ్రీను, మట్టయ్య, పిట్టల లక్ష్మయ్య, బైరుభద్రయ్య, కొమ్ము రాంబాబు, కోటయ్య,శోభన్‌బాబు, పగడాల ఉపేందర్, చిలక రమేష్, గౌన్లపుల్లయ్య, శ్రీను, నాయిని మల్లయ్య, బొమ్మకంటి రాంబాబు, బొమ్మకంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీహమాలీ కార్మికులను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



సీడబ్ల్యూసీ హమాలీ కార్మికులను ప్రభుత్వపరంగా నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక గిడ్డంగి హమాలీ కార్మికులతో కలిసి 'చలోఢిల్లీ' సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, కర్షకులు, సామాన్య కూలీల బతుకులు దుర్బలంగా మారాయని పేర్కొన్నారు. వ్యవసాయ నల్లచట్టాలు, లేబర్ కోడు లు,జి.యస్.టి నల్ల డబ్బు, నిరుద్యోగం, స్త్రీలపై అత్యాచారాలు హత్యలు, కుల మత ప్రాంతీయవిద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప దేశానికి జరిగిందేమీ లేదన్నారు.దేశంలో కోట్లాది మంది హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తూ ప్రభుత్వానికి, వ్యాపార వర్గాలకు లాభాలు తెస్తున్న కానీ వారి సంక్షేమాన్ని గాలికి వదిలి వేయడం అన్యాయ మన్నారు.ప్రభుత్వ గిడ్డ0గులలో పని చేసే హమాలీ కార్మికులకు 4 నెలలు కావస్తున్నా వేతనాలు మంజూరు కాక పోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.దేశం లో మోడీ ప్రభుత్వం కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్ శక్తుల జేబులు నింపే చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.ఏప్రిల్ 5 న లక్షలాది మంది కార్మిక, కర్షకులు చలో పార్లమంట్ కార్యక్రమానికి బయలు దేరుతున్నరని అయన తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు మాట్లాడుతూ హమాలీలకుపీఎఫ్, ప్రభుత్వం బాధ్యత లేకుండా ఉందని పేర్కొన్నారు. కార్మికుడి వాట తప్ప ప్రభుత్వమేమి పట్టించుకోవడం లేదన్నారు.పని భద్రత, గుర్తింపు కార్డ్స్ లేవని, పింఛన్ సౌకర్యం లేదని, పని చేస్తే తప్ప బతుకుదెరువు లేదని తెలిపారు.రానున్న కాలంలో హమాలీ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ అధ్యక్షుడు బాలరాజు, రాజు, శ్రీను, వెంకన్న, నారాయణ, నర్సయ్య, రవి తదతరులు పాల్గొన్నారు.



పరీక్షల సమయంలో యోగా దివ్య ఔషధం

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ- కోదాడరూరల్

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిళ్ళ నుండి బయటపడటానికి యోగా దివ్య ఔషధమన్ని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.సోమవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా అవగాహనా సదస్సు ఆయన మాట్లాడారు. యోగ సాధనతో మానసిక ప్రశాంతత,శారీరక దృఢత్వం కలుగుతాయన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యతోపాటు విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు మహిళల రక్షణకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన చేస్తున్న కిట్స్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ మహిళా విద్యార్థుల ఉన్నతికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. విద్యతో పాటు అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సీఐలు శివశంకర్,ప్రసాద్,కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటినాగేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, రామచంద్ర మిషన్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి ఒక్కరి సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ పీఏసీఎస్‌చైర్మెన్ ఆవుల రామారావు పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తమ పాలకవర్గం ఏర్పడిన మూడేండ్లకాలంలోనే రూ.8 కోట్లతో నడుస్తున్న సొసైటీని నేడు రూ.25 కోట్ల టర్నోవర్‌కు తీసుకెళ్లామన్నారు.రూ.కోటితో సంఘం పరిధిలోని గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ధాన్యం నిలువ చేసుకునేందుకు గోదాంల నిర్మాణం చేపట్టామన్నారు.రూ. 90 లక్షలకు పైగా తక్కువ వడ్డీకే బంగారంపై రుణాలు అందజేశామన్నారు.అంతేకాకుండా అన్ని వర్గాల వారికి బ్యాంకులో లాకర్ సౌకర్యం కల్పించామన్నారు. స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలును 90శాతం రికవరీ చేశామన్నారు.గుడిబండ గ్రామంలో రెండెకరాలస్థలంలో 2000 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి నాబార్డుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో పీఏసీఎస్‌ను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు తమ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు.ఈ సమావేశంలో వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, గుండపునేని ప్రభాకర్‌రావు, గుజ్జబాబు, కాసాని రమాదేవి, శెట్టి శ్రీనివాసరావు, బొర్ర చంద్రమౌళి, వట్టే సీతారామయ్య, బానోత్ గోబ్రా, శిరంశెట్టి వెంకటేశ్వర్లు,సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు వేములరాముడు, బొల్లు ప్రసాద్, సీతయ్య, రామ్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవార్డులతో మరింత బాధ్యత పెరిగింది

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తాను ఇటీవల పొందిన అవార్డులతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అనంతారం గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.తమ గ్రామపంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అధికారులు, పాలకమండలి అందించిన సహకారంతో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు పొందడం సంతోషంగా ఉందన్నారు.దీన్‌దయాల్ పంచాయతీ సతత్ పురస్కారం 2021-22లో జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది అంశాలలో ఆరు అంశాలలో తమ పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అదేవిధంగా ఆదివారం జిల్లాస్థాయిలో నిర్వహించిన అవార్డులలో తమ గ్రామపంచాయతీకి అవార్డు రావడం అనందకరంగా ఉందన్నారు.కాగా ఆయన మంత్రి జగదీష్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డును ఆదివారం పంచాయతీ కార్యదర్శి రాజేష్‌తో కలిసి అందుకున్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ సమక్షంలో అవార్డు పొందినట్టు తెలిపారు.రానున్న రోజుల్లో కూడా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి అందరి సహకారం అందించాలని కోరారు.

'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో 3 ఏప్రిల్ నుండి 13 ఏప్రిల్ వరకు జరిగే పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్య శాఖాధికారులను కలెక్టర్ యస్.వెంకట్రావ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏప్రిల్ మాసంలో మూడు ఉదయం 9.30 నుండి13. మధ్యాహ్నం 12.30 వరకు జరిగే పది పరీక్షల నిర్వహణ, మౌలిక వసతుల ఏర్పాట్లపై విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, యస్. మోహన్‌రావులతో కలిసి మాట్లాడారు.పరీక్షలు ప్రశాంతవాతావరణంలో జరగాలని వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12221 మంది అలాగే ప్రైవేట్ విద్యార్థులు 165 మంది మొత్తం 12386 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు.జిల్లాలోని ఏర్పాటు చేసిన 69 కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఏర్పాటు చేసే వైద్య శిబిరాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పక ఉంచాలని సూచించారు.కేటాయించిన రూట్‌లలో పరీక్షల సమయంలో ఆర్టీసీ బస్సులు విద్యార్థులను ముందుగా తీసుకువెళ్లే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఈఓ అశోక్, డీఎస్పీ రవి,విద్యుత్ శాఖ , వైద్య , పోస్టల్, ఆర్టీసీ, ట్రెజరరీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనని డయాగ్నస్టిక్ సెంటర్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

- ఈ నెల 25న తప్పుడు రిపోర్టు ఇచ్చారని బాధితుడి ఆందోళన
- నోటీసులిచ్చిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని జనని డయాగ్నస్టిక్ సెంటర్‌పై సోమవారం డీఎంహెచ్‌వో కోటాచలం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, ల్యాబ్‌లోని సామగ్రిని పరిశీలించారు. సామగ్రి ఎక్స్పైరీ డేట్ ముగిసినట్లుగా, ల్యాబ్ అనుమతి రెన్యువల్ సంవత్సరం కిందే ముగిసినట్టుగా గుర్తించారు.కంప్యూటర్, రిజిస్టర్ తనిఖీ చేసి మాన్యువల్ రిజిస్టర్‌లో ఐడీని, కంప్యూటర్ రిజిస్టర్‌లో ఐడీ ఒకటిగా లేదని గుర్తించారు.అంతేకాకుండా రక్త పరీక్ష వచ్చిన వారి వివరాలు పొందుపర్చాలని సూచించారు. ఈ నెల 25న గాంధీనగర్‌కు చెందిన వట్టె గంగరాజు షుగర్ పరీక్ష చేయించుకోగా తప్పుడు రిపోర్టు



ఇచ్చారని గంగారాజు ఆరోపణ మేరకు పత్రికల్లో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకొని తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు రిపోర్టు ఇవ్వడమే కాకుండా మరో గంగరాజు రిపోర్టును పొరపాటున ఇచ్చామని పేర్కొంటున్నట్లు తెలిపారు.ఆ గంగరాజు పూర్తి వివరాలు లేకపోవడంతో దానిపై నిర్వాహకులు మరో గంగరాజును సృష్టించారా అనే కోణంలో విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ల్యాబ్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు.ఆయన వెంట డెమో అధికారి అంజయ్య, బూతరాజు సైదులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలి

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -బీబీనగర్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామాల్లో అభివృద్ధి సాధించినట్లే బీఆర్‌ఎస్ పార్టీని కూడా అదే స్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు రాష్ట్ర విద్య శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చినారు, సోమవారం నాడు బీబీనగర్ మండల కేంద్రంలోని పిఆర్‌జి గార్డెన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అంతకుముందు మండల కేంద్రంలో నూతనంగా రూ.కోటి 56 లక్షలతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి,అడిషనల్ కలెక్టర్ తివారి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డితో కలిసి శంకు స్థాపన చేసినారు అనంతరం సమ్మే కార్యక్రమం కి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా ఉందని, రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలవుతలేవని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ తప్ప వెరే పార్టీలకు పుట్టగతులు ఉండవని అన్నారు, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రైతుల నుండి విద్యుత్ చార్జీలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్న కేసీఆర్ ను దేశ నలమూలల నుండి ఇతర రాష్ట్రాల నాయకులు గుర్తించి కేసీఆర్ సేవలు దేశానికి అవసరమని భావించి వారి ఆలోచన మేరకు బీఆర్ఎస్ పార్టీగా టిఆర్ఎస్‌ను మార్చి మార్చడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు పుట్టగతులు లేకుండా చేయాలని దానికి గ్రామాల నుండి పునాదులు వేయాలన్నారు, ప్రజా సంక్షేమ పథకాలు అన్ని కేసీఆర్ ఆలోచన మనసులో నుండి పుట్టింది అని, గులాబీ రంగు పార్టీ చేసిన పథకాలను ఘనంగా చెప్పుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, అంతకుముందు ఆయా గ్రామాల సర్పంచులను సమావేశం పైకి ఆహ్వానించి వారి గ్రామాల్లో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు అమలు, గ్రామాల అభివృద్ధి పై పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు కొలుపుల అమరేందర్, ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ మల్లగారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచాల రవికుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిరసన దీక్ష

నవతెలంగాణ -రామన్నపేట



ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నకిరేకల్ నియోజక వర్గం ఇన్‌చార్జ్ కొండేటి మల్లయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ,మండల కిసాన్ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకుశివ, పాల సంఘం చైర్మన్ మోటే స్వామి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు భట్టి సంతోష్, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

చట్టసభలలో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

చట్టసభలలో బీసీల బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రావుల రాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలో మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా మంత్రిని రావుల రాజు ప్రత్యేకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రావుల రాజు మాట్లాడుతూ నాటికి 85శాతం ఉన్న బీసీల బిల్లును చట్టసభలలో పెట్టడం ద్వారా బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు.

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -రామన్నపేట

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశం ఈనెల 28న ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నందున్న సంఘం సభ్యులు, రైతులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 1.9.2022 నుండి 28.2.2023 వరకు చేసిన ఆరోమాసాల జమ- ఖర్చులు, 28.2.2023 నాటి ఆస్తి అప్పుల పట్టికను, సంఘం భవనం, గోదాము నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని ఆమోదించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సీఈవో జంగారెడ్డి, సంఘం డైరెక్టర్లు ఉన్నారు..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-గుండాల



ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కొర్న దేవయ్య 60 వేలు,కొర్న స్వామి 37,500,సురిగల భిక్షం 30 వేలు,బీసు సారమ్మ 25 వేలు,జక్కుల స్వరూప 22,500 రూపాయలు సోమవారం సర్పంచ్ జక్కుల భిక్షమయ్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆల్లా డైరెక్టర్ ఇమ్మడి దశరథ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగూరి మల్లేష్ నాయకులు జక్కుల లింగయ్య, వంగూరి అనిల్,పురుగుల మచ్చగిరి,పొన్నగాని సమ్మయ్య,ఉప్పుల మచ్చగిరి,కారుపోతుల సాయి కుమార్,ఉప్పలయ్య,రాములు, ఏసేపు,వెంకటయ్య,లింగయ్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో నూతన నిర్మించనున్న ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి, బొడ్రాయి ఏర్పాటుకు స్థానిక జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్, రైతు సంఘం నాయకుడు చలమల్ల నరసింహారెడ్డి, వార్డు సభ్యులు రాపోలు లక్ష్మీనారాయణ, గుర్రం నీరజా వెంకటరమణ, గోశిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ ఆటోలకు స్టాండ్ కేటాయించాలి

భువనగిరిరూరల్ : భువనగిరి కొత్త బస్టాండ్‌లో లోకల్ ఆటోలు నిలుపుటకు ఆటో స్టాండ్ కేటాయించాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ లోకల్ ప్రయాణికుల సౌకర్యార్థం భువనగిరి బస్టాండ్‌లో ఆటోలకు స్టాండ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ, ఏసీపీ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎడ్ల నరేష్ కార్యదర్శి కొలిపాక బాలు,మచ్చ శివ, నవీన్, వలి, స్వామి, రాములు, రాజు, ఉపేందర్, సతీష్, గణేష్, ఎల్లయ్య, మధు లు పాల్గొన్నారు.

పల్లె దవఖానాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి,ప్రభుత్వ విప్ గొంగడి సునీత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో ప్రాథమిక ఉప కేంద్రం పల్లె దవాఖాన ను ఎమ్మెల్సీ నిధులతో, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దవఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. పల్లె దావఖానాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, కృతజ్ఞతలు తెలిపారు.పల్లె దావఖానాలో ఉచితంగా 108 రకాల మందులు, రోగనిర్ధారణ పరీక్షలు, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆలేరులో మొత్తానికి ఆరోగ్య ఉప కేంద్రాలు 31 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరయ్యాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మెన్ బల నర్సయ్య,ఎంపీడీవో సరిత,గ్రామ సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్,ఎంపీటీసీ అనిత కావ్య ఈశ్వర్ గౌడ్,ఉప సర్పంచ్ అశోక్, డాక్టర్ శ్రవణ్ కుమార్. నాయకులు ర్యాకల నర్సింహ,మన్నె శ్రీధర్, పెద్దలు, రాములు, అనిల్, సాయికుమార్,రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి,గణేష్,సోషల్ మీడియా సాయికుమార్,వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సకాలంలో బియ్యం పంపిణీ చేయాలి



- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రజలకు సకాలంలో బియ్యం పంపిణీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో సివిల్ సప్లై డిఎం గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల గోదాం పాయింట్ ఇన్చార్జీలు, రేషన్ షాప్ డీలర్ల ప్రతినిధులు, హమాలీ ప్రతినిధులతో ఆయన సమావేశమై ప్రజా పంపిణీ వ్యవస్థ సమీక్షించారు. జిల్లాలో గల 2,16,962 మంది రేషన్ కార్డుదారులకు బియ్యం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల గోదాం పాయింట్ల నుండి రేషన్ షాపులకు సకాలంలో సరఫరా చేయాలని, రేషన్ షాపు డీలర్లు సకాలంలో తమ షాపులను తెరిచి సక్రమంగా ప్రజలకు బియ్యం పంపిణీ చేయాలని, సక్రమ పంపిణీకి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

మడిగలవేలానికి ఆసక్తి చూపని వ్యాపారస్తులు

- వసూలు కానీ రూ.25 లక్షల పాత బకాయిలు ?
- మడిగిలలో బినామీదారుల ఎక్కువ

నవతెలంగాణ -వలిగొండ



మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీలో సోమవారం వేలం పాటలు సర్పంచ్ లలిత అధ్యక్షతన 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను వేలం నిర్వహించారు. 33 మడిగలకు గాను 33 మాడిగాలు వాయిదా పద్దాయి 2021 నవంబర్లో అక్రమంగా ఆర్థిక సంవత్సరం మధ్యలో వేలం పాట నాలుగు నెలల కాలానికి నిర్వహించారు. అప్పటికే పాత బకాయిలు రూ.15 లక్షల పైగా వసులు కాకుండా వదిలేశారు. మార్చి 2022న తిరిగి వేలంపాట నిర్వహించారు. నవంబర్ ముందు ఉన్న రేట్ల కంటే అదనంగా రెండు వందల శాతం రేట్లు పెరిగాయి. సంబంధిత మడి గల లో వ్యాపారస్తులు ఉండటానికి ఆసక్తి చూపలేదు కేవలం 8 మడుగులకు మాత్రమే వేలంపాట నిర్వహించారు మిగతా డిపాజిట్లు కట్టకపోవడంతో వాయిదా వేశారు. తిరిగి రేట్లు పెరిగినందున పై అధికారులకు తగ్గించాలని కోరినప్పటికీ పై అధికారులు నిబంధన ప్రకారం తగ్గించడానికి వీలులేదని తెలిపారు. సదరు మడిగలను డిపాజిట్ చెల్లించని వ్యాపారస్తులను అక్రమంగా ఉన్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సోమవారం నిర్వహించిన మూడవసారి వేలం పాటలు వాయిదా పడ్డాయి చాలామంది డబ్బులు చెల్లించకుండా మడి గెలలు వ్యాపారాలు కొనసాగిస్తున్నప్పటికీ వేలం పాట నాటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం తిరిగి మార్చి 31వ తేదీన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని ఎంపీఓ మజీద్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మత్స్యగిరి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వేలంపాటదారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- అడ్డగుడూర్

మండలంలోని చౌళ్లరామారం గ్రామానికి చెందిన దర్శనాల ఎల్లమ్మ, ఎలిమినేటి తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి రవి సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు లింగాల మధుసూదన్ రెడ్డి, అల్లం వెంకన్న, నిమ్మనగోటి భాను, చింతల శ్రీశైలం, దుస్సా వెంకన్న, కమ్మంపాటి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే జానకిపురం ఎంపిటిసి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గోడపత్రిక ఆవిష్కరణ

ఆలేరుటౌన్: మండల కేంద్రంలో ఏప్రిల్ 6 తేదీ న నిర్వహించు వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గోడ పత్రిక ఆవిష్కరణ మండల కేంద్రంలో సోమవారం శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో పాఠశాల ప్రిన్సిపల్ బండిరాజుల శంకర్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు బింగి భాను , చంద్రగిరి వెంకటేష్ బండిరాజుల శంకర్, బొట్ల సంపత్ ,మర్ల సాయి, రామకృష్ణ ,అభిరామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ జీపీగా రామలింగపల్లి

బొమ్మలరామారం :మండలంలోని రామలింగపల్లి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో భాగంగా జాతీయస్థాయి అవార్డులలో జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు అందుకోవడం జరిగిందని రామలింగపల్లి సర్పంచ్ యంజాల కళా సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రామలింగపల్లి గ్రామ సర్పంచ్ యంజాల కళా సత్యనారాయణ అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మల్లేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

రాజాపేట:మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి ఇంజనరేశ్, ఇంజకృష్ణ, గంధమల్లవెంకటేశం, చల్లురిచిన్నపోచయ్య, శ్రీశైలంయాదవ్ వడ్లకొండనారాయణ, శ్యామలభాస్కర్ , బల్లనరాహరి, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్ , బొమ్మనరేష్, కటకంనగేష్ ,కటకంగణేష్ , గోట్టిపాములశ్రీనివాస్, గుర్రంసిద్దిరాములు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచి పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

ఆలేరురూరల్:మండలంలోని మంతపురి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం సోమవారం చేపట్టారు ఈ సందర్భంగా డాక్టర్ అనుశ్రీ మాట్లాడుతూ 121 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు మిగతా 18 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం అనిత ,ఆశ వర్కర్లు మంజుల, విజయ, మంజుల, లలిత సిబ్బంది మధు ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కి కాంగ్రెస్ గ్రామశాఖ సన్మానం

భువనగిరి రూరల్ :జిల్లా స్థాయిలో ఉత్తమ జాతీయ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్‌ను సోమవారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్వంగ నరసింహ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అంకిత మైనటువంటి శాలిని జంగయ్య యాదవ్ వారు మరింత ఎదగాలని, ముందుకు పోవాలంటే వారికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామఅభివృద్ధికి సహకారం అందించిన ఎమ్మెల్యే కి, ఎంపీ కి, జిల్లా పరిషత్ చైర్మెన్, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్ ఎంపీటీసీ,జిల్లాస్థాయి,మండల స్థాయి అధికారులకు , పంచాయతీ కార్యదర్శి సహకారంతో గ్రామస్థాయిపాలకవర్గ సభ్యులుసిబ్బంది, ప్రజల భాగస్వామ్యంతో సమిష్టి సహకారంతో అభివృద్ధిచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం పుల్లయ్య, ఎల్లంల నరసింహ, మట్ట బాలకిషన్, బబ్బురు వెంకటేశం, వంగాల రమేష్, కంబాలపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన హరిశంకర్ గౌడ్

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని మేడికుంటపల్లిలో బీజేపీ నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి దశదినకర్మకు సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ ,మండల అధ్యక్షులు ఎల్లేష్ ,శ్రీధర్ రెడ్డి, పాండురంగారెడ్డి ,శత్రు నాయక్ ,రవీందర్ రెడ్డి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు టౌన్ :నేడు ఆలేరు పట్టణానికి వస్తున్న జన చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని కోరుతూ, గోడ పత్రికలను మండల కేంద్రంలోని సోమవారం వాడ వాడలా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్, కాసుల నరేష్, నాగరాజు, నవీన్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు

జనచైతన్యపోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ఆలేరురూరల్

నేడు భువనగిరిలో జరిగే జన చైతన్య యాత్ర జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మిట్ట శంకరయ్య సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మేకల బాలరాజు ,మహిళలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఈక్కిరి రాణి మాధవి జూకంటి మౌనిక రవిలకు ఒక కల్యాణలక్ష్మీ చెక్కులను సోమవారం సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి ,ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, ఉప సర్పంచ్ నీలా రామన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాలపు శేఖర్ రెడ్డి, ఎలగందుల వెంకటేశ్వర్లు, కళ్లెపు శ్రావణ్ ,మాధవరెడ్డి ,యాదగిరి రమేష్ వీఆర్ఏ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- 35 గొర్రెలు మృతి
- మండల పశు వైద్య అధికారి పంచనామా



నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

హైదరాబాద్‌లో నాలుగేళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి సంఘటన తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. అభంశుభం తెలియని చిన్నారి కుక్కల దాడిలో మరణించడం అందరినీ కలిచి వేసింది. దీంతో కుక్కలను చూస్తే హడలిపోయే పరిస్థితి వచ్చింది. అయితే వీధి కుక్కలు మనుషులనే కాదు..జంతువులను కూడా బతికనిచ్చేలా కనిపించడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి 35 గొర్రెలను చంపేశాయి.గ్రామానికి చెందిన మందుల అయిలయ్య, కోళ్ళ పాపమ్మ లనే గొర్రెల కాపరులు ఆదివారం సాయంత్రం గ్రామంలోనే దొడ్డి లో గొర్రెల మందను తోలారు.మధ్య రాత్రి ఒక్క సారిగా వీధి కుక్కలు గొర్రెల మంద పై విచక్షణ రహితంగా దాడి చేసి పీక్కా తిన్నాయి.గొర్రెల అరుపులు విని కాపరులు వచ్చే లోపే 35 గొర్రెలు మృతి చెందాయి.సుమారు రూ.4లక్షల నష్టం జరిగింది. దీంతో గొర్రెల కాపరులు బోరున విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల పశు వైద్యాధికారి పృథ్వీరాజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రాథమికంగా పంచనామా చేశారు. ప్రభుత్వానికి పంచనామా రిపోర్టు అందజేస్తానని తెలిపారు.

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, సీపీఐ (ఎం) నాయకులు బోదాసు వెంకటేష్ లు మాట్లాడుతూ గొర్రెల కాపర్లు గొర్రెలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల కాపరులు వీధిన పడ్డారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మానవతా దృక్పథంతో గొర్రెల కాపులను ఆదుకోవాలని కోరారు.

కార్మికుల హక్కుల సాధనకు సమరశీల పోరాటాలు చేసేది సీఐటీయూనే



- రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు దాసరి పాండు

నవ తెలంగాణ- ఆలేరు రూరల్

కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం సమరశీల పోరాటాలు చేసేది సీఐటీయూ అని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు అన్నారు .సోమవారం మండలంలోని టంగుటూరు గ్రామ పరిధిలో ఉన్న గౌతమి కంపెనీ కార్మికులు బిఎంఎస్ నుండి సీఐటీయూలోకి విలీన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వృత్తే నమ్ముకొని పనిచేస్తున్న కార్మిక వర్గంతో వెట్టి చాకిరి చేయించుకుంటూ దేశంలో పెట్టుబడిదారుల కార్పొరేట్ శక్తుల కంపెనీ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయన్నారు. .బీఎంఎస్ నుండి కార్మికులు కంపెనీ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఉమేష్, ఉపాధ్యక్షుడు మహేందర్, నాయకులు వీరమల్లు ,భాస్కర్ ,గణేష్ ,కృష్ణమూర్తి, శ్రీను ,లక్ష్మణ్ ,వెంకటేష్ ,కృష్ణ, శ్రీధర్ సిఐటి లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మోరిగాడి రమేష్ ,సిఐటియు కంపెనీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శ్రీధర్ నాయకులు వెంకటేష్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగనర్సింహులు అన్నారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి దుంపల మల్లారెడ్డి 17వ వర్ధంతి సభను యాదగిరిగుట్ట మండలం కాచారంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా మత భావాలను రెచ్చగొట్టి ప్రజలను అనైక్యత కు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలోనే అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాలపైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ నెల 28న భువనగిరి జిల్లా కేంద్రంలో దుంపల మల్లారెడ్డి నిర్మించిన సిపిఐ ఎం కార్యాలయ ప్రారంభోత్సవం జయప్రదం చేయాలని అన్నారు పార్టీ జెండాను ఒంటేరు పెంటారెడ్డి ఆవిష్కరించారు సిపిఐఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొల్లూరి రాజయ్య వివిధ పార్టీల నాయకులు కొండ అశోక్ రెడ్డి రామిరెడ్డి బెజాడి కుమార్ ఇప్ప రామకృష్ణ రాజయ్య దుంపల రామిరెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాపురం గ్రామానికి జిల్లాస్థాయి అవార్డు



- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి:సర్పంచ్

నవతెలంగాణ-గుండాల

గుండాల మండలం గంగాపురం గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా సమృద్ధి తాగునీటి సరఫరా విభాగంలో జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు లభించింది.జాతీయ పురస్కారాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయి అవార్డును గ్రామ సర్పంచ్ దార సైదులు అందుకున్నారు.ఈసందర్భంగా ఆయన నవ తెలంగాణ తో మాట్లాడుతూ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమైందన్నారు.ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డి కృషితో ఎస్ డీఎఫ్ నిధులు రూ.25 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు మరియు పల్లె ప్రకృతి వనం,క్రీడా ప్రాంగణం,డంపింగ్ యార్డ్,వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ పనులు పూర్తి చేసుకున్నామన్నారు.గ్రామాభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,పాలకవర్గం,సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గ్రామానికి జిల్లా స్థాయిలో అవార్డు రావడం సంతోషకరమని,ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

మాందాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని మాందాపురం గ్రామ శాఖ నూతన అధ్యక్షుని ఎన్నిక మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్ రాజ్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా పల్సం నవీన్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా దేశపాక బాబు, ప్రధాన కార్యదర్శిగా కుసంగి రాములు, సహాయ కార్యదర్శులుగా పల్సం బుచ్చిరాజు, గొలనుకొండ గాలయ్య, కోశాధికారిగా కుసంగి స్వామి, యూత్ అధ్యక్షులు పల్సం శివ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు కుసంగి విజయ్, ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు గా ఆవుల మహేష్ యాదవ్, ఎన్ఎస్ యు ఐ ఉపాధ్యక్షులుగా ఆవుల కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గరిసె రవి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతూరి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు సోలిపురం వెంకటరెడ్డి, పల్సం శంకరయ్య, పల్సం అంజయ్య, బద్దుల రాజు,ఎస్.కె రహీం, బసవ పున్నయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు నియోజకవర్గంలోని మొటకొండూర్ , ఆలేరు, ఆత్మకూర్(యమ్), గుండాల తదితర ప్రాంతాలలో ఆకాల వర్షాల వల్ల , వడగళ్ల వాన వల్ల వరి పంట నష్టపోయిన, పండ్ల తోటలు నేలరాలిన , కూరగాయల సాగుచేసిన రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. స్వతరమే నష్టపోయిన రైతులకు భరోస కల్పించి, నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

రైతాంగాన్ని ఆదుకోవాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరి రూరల్

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ అఖిల భారత తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పైల్ల యాదిరెడ్డి, కొల్లూరు రాజయ్య జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, ఉప్పుల కొమరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చెడపల్లి రవీందర్, ఎలగందుల అంజయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,చెక్క వెంకటేష్ ,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, దొంతి సారపు లక్ష్మీపతి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ లు పాల్గొన్నారు

లీకేజీలపై సీబీఐతో విచారణ చేయించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ చేయించాలని బీఎస్పీ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ చైర్మెన్‌ను వెంటనే భర్తరఫ్ చేయడంతో పాటు బోర్డును కూడా పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రులు పేపర్ లీకేజీలు సర్వసాధారణమని పేర్కొనడం సిగ్గుచేటని విమర్శించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అంటే తెలంగాణ మంత్రులకు చాలా చులకనగా ఉందని, పరీక్షలపై విచారణ చేపట్టి అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జులు ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్షిరాం, మైనారిటీ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, జిల్లా ఈసీ మెంబర్లు గ్యార మారయ్య, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంకిపాక శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు, అడ్వకేట్ దున్న లింగస్వామి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



'పది' పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించండి

నవతెలంగాణ-నకిరేకల్

ఏప్రిల్ 3 నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్ ఎస్సై రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆ వినతిపత్రంలో పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎన్ఎస్‌యూఐ నాయకులు అల్లి అంజన్‌యాదవ్, శివ, సతీష్, దిలీప్, సాయిలు పాల్గొన్నారు.

కడియం రాజు మృతి జాతీయ వాదానికి తీరని లోటు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏబీవీపీ పూర్వ జాతీయ కార్యదర్శి డాక్టర్ కడియం రాజు మృతి జాతీయవాదానికి తీరని లోటుని బిజెపి రాష్ట్ర నాయకురాలు పాదురి కరణ అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కడియం రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో, ప్రధానంగా తెలంగాణ ఉద్యమంలో కడియం రాజు కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారన్నారు ఏబీవీపీ బలోపేతంకు హర్నిశలు శ్రమించారని చెప్పారు ఆ సంఘానికి జాతీయ కార్యదర్శిగా ఉండి ఎంతోమంది పేద విద్యార్థులను ఆదుకున్నారన్నారు. వాపక్షాలు బలంగా ఉన్న ఈ ప్రాంతంలో జాతీయ వాదాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కడియం రాజు ప్రధాన భూమిక పోషించారు అన్నారు. ఆయన మరణం జాతీయవాదానికి బిజెపి పార్టీకి ఏబీవీపీ సంఘానికి తీరనిలోటు అన్నారు. అతని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు ఆమె వెంట బిజెపి నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, బండారు ప్రసాద్, భరత్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వీరబాబు, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సన్లీట్' అనుమతులు రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-మునుగోడు

కిష్టపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న సన్లీట్ ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని ఫార్మా వ్యతిరేక కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఫార్మా వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో పాటు వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆదివారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మా ఏర్పాటు కారణంగా మునుగోడు మండలంలోని అన్ని గ్రామాలు విషపు బారిన పడతావని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సదరు ఫార్మా ఏర్పాటును అడ్డుకోవాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్ఎస్ నాయకులు నారబోయిన రవి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ జాజుల అంజయ్య, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, బోల్గురి లింగయ్య, కాంగ్రెస్ నాయకులు మారగొని అంజయ్య, పాల్వాయి చెన్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనంతుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన కంటివెలుగు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ కేంద్రంలో జనవరి 18 న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసింది. కంటి వెలుగు ద్వారా నందికొండలో మొత్తం 6,011 స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించగా అందులో 1,189 మందికి కళ్ళద్దాలు అవసరం కాగా అందులో 469 కళ్ళద్దాలు ఆర్డర్ ఇవ్వాగా అందులో 267 అద్దాలు అందాయని, మిగతా 202 అద్దాలు అర్డర్లో ఉన్నట్లు డాక్టర్ రతన్ స్టెఫి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పద్మ, కమిస్నర్ రవీందర్, కోఆర్డినేటర్ లింగయ్య, హెల్త్ స్టాఫ్ వీటీ.చార్యులు, నిర్మల, విజయలక్ష్మీ, లక్ప్తి, మజీబ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ :రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 200 మందితో ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు రెడ్డిపల్లి సాగర్, మాద లింగ స్వామిగౌడ్, వల్లపు శ్రీనివాసరెడ్డి, చెరుకు యాదగిరి, గద్దపాటి రాములు, చింత వెంకట నర్సు, అమ్మరోజు నరసింహ, కొంపల్లి యాదయ్య, దిలీప్ రెడ్డి, రెడ్డిపల్లి స్వామి, నంద్యాల అంజిరెడ్డి పాల్గొన్నారు.

పిడిగం నాగయ్యకు సన్మానం

తిరుమలసాగర్ :తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పిడిగం నాగయ్యముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా మండలంలోని రాజవరం గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆయనను ఘనంగా సన్మానించారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లో ముదిరాజ్ జండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సంఘంలో మనకు మనకు మధ్య విభేదాలు ఉండొచ్చు గాని ఇతరులు సంఘంలో జోక్యం చేసుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చేన్నబోయిన నగేష్ ముదిరాజ్, సంఘం నాయకుడు చౌడబోయిన చిన్న వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చౌడబోయిన వెంకటేశ్వర్లు, చెన్నబోయిన లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ పెంటపోయిన వెంకటేశ్వర్లు, లింగాల నాగేశ్వరావు, పోలేపల్లి చిన్న మైసయ్య, చౌడబోయిన మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



చెత్త సేకరణ, ఎరువు తయారీపై అవగాహన

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామాలలో గృహాల నుండి తడి, పొడి చెత్త సేకరణ, వాటి ద్వారా ఎరువుల తయారీ తద్వారా గ్రామపంచాయతీకి ఆదాయ మార్గాలపై సోమవారం నాంపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులకు నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషుకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. చెత్త సేకరణ, ఎరువు తయారీకి సంబంధించి విషయాలు, తదితర వాటిపై వివరించారు. ప్రతిరోజు గ్రామంలో చెత్త సేకరించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. పంచాయతీ కార్మికులకు కావలసిన బూట్లు, మాస్కులు, యూనిఫామ్ తదితర వస్తువులను అందజేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఇన్‌చార్జి ఏపీఓ వివేక్ సాగర్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శులు ఎండీ.సత్తార్, జావేద్, సయ్యద్, కిరణ్, ఉత్తమ్, సంధ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి నల్లగొండ జిల్లాలో ఎంసెట్, నీట్ ఎంట్రన్స్ కోసం షార్ట్ టర్మ్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలల ఆర్‌సీఓ ఎం. షకీన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ సమ్మర్ క్యాంప్‌లో అర్హత గల అధ్యాపకుల నుండి తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 29వ తేదీలోగా జిల్లాలో నార్కట్‌పల్లి మండలంలోని మూసీ బాయ్స్ కళాశాల నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీరిని డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు భవాని ఫోన్ 9295903885 సంప్రదించాలని సూచించారు.

పోషణ అభియాన్ వరం

నవతెలంగాణ-పెద్దవూర

పోషణ అభియాన్ అంగన్‌వాడీ లబ్దిదారులకు వరమని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో అంగన్ టీచర్లకు, ప్రజాప్రతినిధులకు, పోషణ పక్షంపై అనుముల ఐసీఐడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాపోషకాహార విలువలతో కూడిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అంగన్వాడీ లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, వైస్ ఎంపీపీ గోన వివేకరావు, ఏసీడీపిఓ సువర్ణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు వెంకాయమ్మ, గౌసియాబేగం, కమలాభాయి, సర్పంచులు, ఎంపటీసీలు తదితరులు ఉన్నారు.

మహిళా సర్పంచ్‌ను కించపరచడం సరికాదు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపసర్పంచి ఏకుల సురేష్ మహిళా సర్పంచ్ అని చూడకుండా పంచాయతీరాజ్ చట్టంపైన సర్పంచ్‌కు అవగాహన లేదని కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని చింతకుంట్ల సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను అన్నారు. సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సురేషు తనపై కక్ష సాధింపు చర్య దిశగా తప్పుడు మాటలు మాట్లాడుతూ మహిళా సర్పంచ్ అని చూడకుండా కించపరుస్తున్నాడని ఆరోపించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ముందు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువకులకు ఎస్బీఐ ఆర్సేటి ఆధ్వర్యంలో ఉచిత సెల్ ఫోన్ రిపేరింగ్‌లో 30 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఈ. రఘుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు గలవారు ఏప్రిల్ 5 వ తేదీ లోగా ఎస్బిఐ ఆర్సేటి రాంనగర్ నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9701009265 ని సంప్రదించాలని తెలిపారు.

'పది' పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో 12 ఎస్ఎస్సీ పరీక్షా కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశామని మండల విద్యాధికారి ఎం. బాలాజీనాయక్ తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించబడే ఎస్-ఎస్సీ పబ్లిక్ పరీక్షలకు మిర్యాలగూడ పట్టణంలోని 12 కేంద్రాలలో 2,490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, అన్ని పరీక్షా కేంద్రాలలో ఫర్నిచర్, ఎలక్ట్రిఫికేషన్, త్రాగునీటి సౌకర్యంతో పాటు బాల, బాలికలకు వేరువేరు శౌచాలయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పది పరీక్షలకు సంబంధించి అన్ని వసతులు, నిర్వహనలో లోపాలు లేకుండా కట్టుదిట్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు భయాన్ని వీడి ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.

చెట్టుపై నుండి కింద పడి వ్యక్తి మృతి


నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చింత చెట్టు చింతపండు దులపడానికి వెళ్ళి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెరువుగట్టు శివారులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బోడి గే రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి గ్రామానికి చెందినసామ యాదగిరి రెడ్డి (62)భార్యమనోరమ్మ తో ఇరువురుకలిసి ఆదివారం సాయంత్రం చెరువు గట్టు గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో చింత చెట్టు చింతపండు దులపడానికి వెళ్ళి సామ యాదగిరి రెడ్డి చెట్టు ఎక్కి చింత పండు దులుపుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కాలుజారి కింద పడగా యాదగిరి రెడ్డి కి బలమైన గాయాలయ్యాయి. అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం యశోద హాస్పిటల్ హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు భార్య మనోరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోయూత్ రిక్రియేషన్ క్లబ్ (వైఆర్సి)వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్ర స్థాయిల పురుషుల ఇన్విటేషన్ డే అండ్ నైట్ కబడ్డీ పోటీలను సాగర్ సిఐ నాగరాజు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు .ఈకార్యక్రమంలో ఎస్ఐ పెద్దపంగ బాబు సీనియర్ కబడ్డీ క్రీడాకారులుశాగం పెద్దిరెడ్డి, చెవ్వ బుచ్చిరెడ్డి (దేవస్థానం చైర్మన్)నాగెండ్ల వెంకటరెడ్డి,చెవ్వ నాసర్ రెడ్డి, చవ్వ వీరారెడ్డి, శాగం సైదిరెడ్డి,శాగం వెంటేశ్వర్ర రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పిడిగం నాగయ్య, ఆవుల నాసర్ రెడ్డి,కాంసాని సాంబశివారెడ్డి ,శాగం అంజిరెడ్డి ,శాగం కోటిరెడ్డి ,నెతి శంకరయ్య ,కబడ్డీ క్రీడాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి

దైవ చింతనతో మానసిక ప్రశాతంత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం కాల్యానాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ కాళికమత, పెద్దమ్మ తల్లి విగ్రహం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రమావత్ జుక్క ఉమ్లా, ఎంపీటీసీ బుజ్జి పత్యానాయక్, మాజీ సర్పంచ్ తండు వెంకటయ్య, తండు కవిత చంద్రయ్య, గొడుగు వెంకటయ్య, గోసుల అనంతగిరి, బొల్లు రామకృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నామని సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని నెల్లికల్ అంగన్వాడీ రెండవ సెంటర్లో పోషన్‌అభియాన్ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ శ్రీదేవి ఆద్వర్యంలో నిర్వహించారు. దీనిలో బాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సూపరైజర్ మాట్లాడుతూ రక్తహీనత, లోపపోషణ అధిగమించుటకు మంచి పోషక ఆహార విలువలతో కూడిన పౌష్టికాహార బాలామృతం ,గుడ్లు , పాలు పప్పు, ఆకు కూరలు ,అందిస్తున్నాం అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిర్వాణి మాట్లాడుతూ అంగన్‌వాడీలే కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిందు, శ్రీదేవి, నరసయ్య, అంగన్వాడి టీచర్లు నాగేశ్వరి, సైదమ్మ, రమాదేవి, ఆశా వర్కర్ మరియమ్మ, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో రమేష్‌నాయక్

నవతెలంగాణ-డిండి



డిండి మండలం కాల్యా తండాలో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్త్యా రమేష్‌నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.41,000 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొగ్గులదోన మాజీ ఉప సర్పంచ్ తేజునాయక్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్నా దినేష్, మండల కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, మైనారిటీ సెల్ నాయకులు బల్మూరి లక్ష్మయ్య, ఆంగోత్ గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు తండావాసులు పాల్గొన్నారు.

సాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అవంతిపురం గ్రామంలో ఘనంగా షిరిడి సాయిబాబా పాలరాతి విగ్రహం ప్రాణప్రతిష్ట సోమవారం ఘనంగా నిర్వహించారు. పూర్ణ హావతి మధ్యన హారతి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక రామకంతరావు దంపతులు కొడాలి బాబురావు లింగంపల్లి మట్టమ్మ, వెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాసరావు, వరలక్ష్మి, రామారావు, శ్రీనివాస్, ఉష, రాము, నరేష్, సాయి భక్తులు సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు సిమ్‌కార్డులు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నాంపల్లి మండలంలోని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు ప్రభుత్వం ఇచ్చిన సీయూజీ సిమ్ కార్డులను నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శేషు కుమార్, ఇన్‌చార్జి ఏపీవో వివేక్‌సాగర్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజయ్య, వెంకటయ్య రవి, నగేష్, రామ్ దాస్, సంధ్య, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ టాబ్లెట్లు పంపిణీ

అడవిదేవులపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలోలో కిషోరాబాలికలకు రక్తపరీక్షలు ఐరన్ మాత్రల పంపిణీ పోషణ పక్వాడలో బాగంగా సోమవారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాలలో కిషోరబాలికలకు ఏఎన్ఎంలు రక్తపరీక్షలు నిర్వహించి బలహీనంగా ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్స్, సిరఫ్‌లు పంపిన చేశారు. ఈ కార్యక్రమంలో బాల్నేపల్లి సర్పంచ్ కుర్ర భిమనాయక్, మెడికల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్ శోబ నారాయణమ్మ, రమదేవి, మనెమ్మ, రాణి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, లలిత, పద్మ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆమడ దూరం

- పాల్తీ తండాలో ముందుకు సాగని అభివృద్ధి పనులు
- వేయని సీసీ రోడ్లు
- అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైపులు
- పగిలి వీధులన్నీ బురద మయం
- తాగునీటికిఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ప్రజాప్రదినిదులు అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర

అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు అలసత్వం కారణంగా మండలంలోని పాల్తీతండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. తాండలో 25ఏప్రిల్2022న ఎస్‌డీఎఫ్ నిధులతో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం స్థానిక శాసనసభ్యులు శిలాఫలకం నిర్మాణం చేశారు. దాదాపు సంవత్సరం క్రితం ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమై నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. పాల్తీ తండా పంచాయతీలో 8వార్డులకు గాను దాదాపు 2,600ల జనాభా కలిగిన గ్రామంలో పలు సమస్యలు ఎక్కడికి అక్కడ పేరుకుపోయాయి. శంకుస్థాపనలు చేసి నెలలు దాటినా పనులు ప్రారంభించక పోవడంపై గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

డ్రైనేజీలు లేక ఇబ్బందులు

తండాలో డ్రైనేజీలు లేక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని విమర్శిస్తున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులు జరపకపోవడంతో



వర్షాకాలంలో కురిసిన వర్షానికి వీధులు వర్షపు నీటితో జలమయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పగిలిన భగీరథ పైపులు

పాల్తీ తండాలో మిషన్ భగీరథ పైపులు పగిలి తాగునీరు కలుషితం అవుతున్నాయి. మెయిన్ బజారు అంత నిల్లుచేరి బురద మయంగా మారుతుంది. ఇండ్లలోకి భగీరథ నీళ్ల రాక తాగు నీటి కోసం ఇబందులు పడుతున్నారు. అసలే వేసవి కాలం నీళ్ల రాక అవస్థలు పడుతున్నారు. పైపులైన్లు బాగుచేయాలని సంభందింత అధికారులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడంలేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి పనులు శంఖుస్థాపనలకే పరిమితం

లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినా పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయే తప్ప అభివృద్ధి పనులు జరగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తండాలో డ్రైయినేజీ నిర్మాణాలు, సీసీ రోడ్లు జరుగుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగిలింది. అభివృద్ధి పనులు నేటికీ ప్రారంభం కాకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా డ్రైయినేజీ నిర్మాణాలు చేపట్టి మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని తండా గిరిజన ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

నిరాశే మిగిలింది

పాల్తీ జేత



తండాలో 20 లక్షలతో సీసీ రోడ్లు వేస్తామని శంఖుస్థాపన చేశారు. కానీ 11 నెలలు గడిచినా పనులు ప్రారంభం కాలేదు. వర్షానికి మోకాళ్ళ లోతు నీళ్ల ఇండ్ల ముందు నిలబడుతున్నాయి.

మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలి

పాల్తీ ధన్సింగ్



తండాలో మురుగు కాలువలు లేక ఇండ్ల ముందు నీళ్లు చేరి దుర్వాసన వస్తుంది. వర్షాకాల మైతే ఎక్కడ చూసినా వీధుల్లో నీళ్లే కనిపిస్తాయి. సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయాలి. దాంతో పాటు మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మతులు చేపట్టాలి.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గెలుపొంది బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని నల్లగొండ జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండల పరిధిలో తక్కెళ్ళపహాడ్ గ్రామంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మిర్యాలగూడ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అంటూ ప్రశంసించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యేగా మళ్లీ భాస్కర్‌రావు గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హన్మంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ చిట్టిబాబు నాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, పాక్స్ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మన్నెం మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నరసింహారెడ్డి, సుజాత, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ పట్టణంలోని నీలగిరి కాలనీకి చెందిన గంగన్న బోయిన లక్ష్మి అనారోగ్యంతో మరణించారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కట్టంగూర్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం నిరంకుశత్వానికి పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెద్ది చుక్కయ్య గౌడ్, నాయకులు రెడ్డిపల్లి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, వల్లపు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, గద్దపాటి రాములు, చింత వెంకటనర్సు, అమరోజు నరసింహ, కొంపల్లి యాదయ్య రెడ్డిపల్లి స్వామి, నంద్యాల అంజిరెడ్డి వార్డు సభ్యులు కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాంపల్లి మండలఅధ్యక్షునిగా కొమ్ముభిక్షం

నవతెలంగాణ-నాంపల్లి



కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షునిగా తుంగపాటి గౌరారం గ్రామానికి చెందిన కొమ్ము బిక్షం నియామకమయ్యారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా వడ్డేపల్లి భాస్కర్‌సాగర్

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షులుగా వడ్డేపల్లి భాస్కర్ సాగర్ సోమవారం నియమితులయ్యారు. ఈయన కాంగ్రెస్ పార్టీకి గతంలో చేసిన సేవలకుగాను ఈ బాధ్యతలు అప్పగించారు. ఆయన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం మడమడక గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, అవిరినేని గోపాలరావు, టీవీఎన్ రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, దీప్లా, లక్ష్మణ్, అంజయ్య, లక్ష్మయ్య, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో ఏప్రిల్ 1, 2 తేదీల్లో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు డీ.నారాయణరెడ్డి తెలిపారు. దామరచర్లలో సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సమ్మేళనాలకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు తోపాటు, జిల్లా ఇంచార్జి కడియం శ్రీహరిలు హాజరౌతున్నట్లు చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు గ్రామాల వారిగా కేటాయించిన తేదీలలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, రైతులు, మహిళలు పెద్దఎత్తున హజాయి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి డీ.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు బాల లక్ష్మీ సత్యనారాయణ, సైదిరెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.